నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 12, డిసెంబర్ 2022 16 పేజీలు






2లో...

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మిన రసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా



2 లో..

# భయపెడుతున్న.. చిరుజల్లులు

కౌలు రైతు బయటపడేదెట్లా!

మబ్బులు.. చిరు జల్లులతో ఆందోళన

టార్పలిన్‌ల సరఫరా లేదు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : రైతుకు ఎప్పుడూ కష్టాలే.. పంట చేతికి వస్తుందో లేదో తెలియదు. ఒకవేళ ఎలాంటి అడ్డంకులూ లేకుండా పంట చేతికొచ్చే సమయంలో వాన దేవుడి ఆగ్రహంతో రైతుల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అనే చందంగా తయారైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 80శాతం మంది కౌలురైతులే భూమిని సాగు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 30శాతం వరకు వరి నూర్పిడి చేశారు. ఇంకా 60శాతం కోతకు సిద్ధంగా ఉంది.



2లో...

## వచ్చే ఎన్నికల్లో నల్లగొండ

# ఎమ్మెల్యేగా పోటీ

నాకు పదవులు ముఖ్యం కాదు

జనవరి నుంచి నియోజవర్గంలో పర్యటిస్తా

భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, 11డిసెంబర్, ప్రభాతవార్త:

తనకు పదవులు ముఖ్యం కాదు, కార్యకర్తలే ముఖ్యమని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం నల్లగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల




2లో...

# కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

వైద్య ఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు

ఆలేరు టౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

భూమి కోసం, బుక్తి కోసం విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కొమురయ్య ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి



తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో దుర్గమ్మ గుడి నుండి సభ ప్రాణంగం వరకు డోలు వాయిద్యాలతో డబ్బు చప్పులతో



2 లో..

## ప్లాస్టిక్ నియంత్రణ

# చర్యలేవీ?

కొనసాగుతున్న ప్లాస్టిక్ వినియోగం

చోద్యం చూస్తున్న అధికార గణం

నడిగూడెం, ప్రభాతవార్త : ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ ఎక్కడబడితే అక్కడ అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వీటి వినియోగంతో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం కవర్లలో వివిధ రకాల వస్తువులను తీసుకెళ్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ కవర్లు ఉత్పత్తి అవుతుంది. క్యారీ బ్యాగులతో సహా ఎన్నో గృహావసరాలకు వాడి పడేస్తున్న ప్లాస్టిక్ హాని కలిగిస్తుంది. పర్యావరణానికి ప్రమాదంగా తయారైంది.



# ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ చర్యలేవీ?

(మొదటి పేజీ తరువాయి..)

తళతళలాడే రంగుల ప్లాస్టిక్ సంచులు తయారు చేయించేందుకు ఉపయోగించే రంగులు, పదార్థాలు క్యాన్సర్ వ్యాధి సోకే అవకాశం ఉంటుందంటున్నారు. క్యాన్సర్ వ్యాధి సోకే పదార్థాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఈ సంచులలో ఆహార పదార్థాలు ఉంచినప్పుడు కలుషితమై ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయి. విష పూరిత ధాతువులు ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించినప్పుడు ఆహార పదార్థాలు కలుషితమవుతాయని పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ సంచులలో మిగిలిపోయిన ఆహారాన్ని ఎక్కడో ఒక చోట పడేయడంతో జంతువులు కవర్లతో సహా తినడంతో హానికరమైన సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ స ంచులను సరిగా పారవేయకుంటే డ్రైనేజిల్లోకి వెళ్లి వాటిని మూసివేస్తున్నాయి. అపరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరుస్తున్నాయి. సమస్యలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022, జూలై 1న ప్లాసిక్ సంచుల వినియోగంపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ సంచుల వినియోగం కొనసాగుతూనే ఉంది. ఉత్తర్వులు జారీ చేయడమే తప్ప సమర్ధవంతంగా అమలు జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్యారీ బ్యాగుల్లో తేలికగా ఆహార పదార్థాలు, వస్తువులను తీసుకెళ్తున్నామని జనం ఆలోచిస్తున్నారే తప్ప భవిష్యత్‌లో జరిగే పరిణామాలను గుర్తించడం లేదు. ఈ క్రమంలో యధేచ్ఛగా క్యారీ బ్యాగుల వినియోగం అన్ని చోట్లా జరుగుతుంది. వీటి నియంత్రణపై అధికారులు కూడా అంతగా దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హోటళ్లలో, కిరాణ దుకాణాల్లో, పండ్ల తదితర దుకాణాల్లో ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గినట్లు కనిపించడం లేదు.

ప్రభుత్వం బ్యాగుల వినియోగాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసినప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పని పూర్తి అయిందనుకుంటున్నారే తప్ప వీటి వినియోగంతో ప్రమాదం చోటుచేసుకుంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు మరింత అవగాహన కల్పించి చైతన్యపరచాలి. అక్కడక్కడా సంబంధిత శాఖల అధికారులు పలు దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు చేసి ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని గుర్తించి అందుకు భాద్యులైన వారికి జరిమానాలు కూడా విధిస్తున్నారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో నియంత్రణ జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంటి నుండి సంచులు తీసుకురావాలని వ్యాపారులు వినియోగదారులకు తెలియపరచాలి. అప్పుడే ప్రజల్లో మార్పు కలుగుతుంది.

ప్రకృతిలో సహజ సిద్దంగా లభించే పదార్థ అణువులతో కాకుండా కృత్రిమంగా తయారు చేసే అణు పుంజాలతో నిర్మితమయ్యే పదార్థం ప్లాస్టిక్. ఈ క్రమంలో ప్లాస్టిక్ వినియోగంతో ఎన్ని ఇబ్బందులు కలుగుతాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ అధికారులు నిఘా ఉంచి ప్లాస్టిక్ సంచుల వాడకంతో కలిగే పర్యావరణానికి, ప్రజలకు జరిగే నష్టాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# భయపెడుతున్న..చిరుజల్లులు

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే క్రమంలో మబ్బులు, చిరు జల్లులు అన్నదాతలను భయపెడుతున్నాయి. ఏపీ, తమిళనాడులో కాకుండా తుఫాన్ ప్రభావం మనపై కూడా ఉండటంతో 4రోజులుగా కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. అన్నదాతలు తమ సొంత ఖర్చులతో టార్ఫలిన్ పట్టాలు కొనుగోలు చేసి ధాన్యం రాసులపై కప్పారు.

జిల్లాలో ఈసారి దిగుబడి పర్వాలేదనే అభిప్రాయంతో ఉన్న రైతుల ఆశలపై ఈ చిరుజల్లులు నీళ్లు చల్లుతున్నాయి. నేరుగా మిసన్ కోసిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రంకు తెచ్చి ఇక్కడే అరబెట్టి ప్రభుత్వ నిబంధలనకు అనుగుణంగా తేమ శాతం వచ్చే వరకు అరబోసి అటు తర్వాతనే కాంటాలు పెట్టాల్సి ఉంటుంది. కానీ వర్షాల కారణంగా ధాన్యంను అరబోసేది ఎట్లా.. కాంటాలు పెట్టేది ఎట్లా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10రోజులుగా రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి రాసులుగా పోసి ఉంచారు. వర్షాలు పడుతున్న సమయంలో ప్రభుత్వమే ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

రైతులను అన్ని విధాలుగా అదుకుంటున్నామని చెప్పే ప్రభుత్వం కనీసం టార్బల్స్‌నైనా సరఫరా చెయ్యాల్సి ఉంది. కానీ అలాంటి సహాయం ఏమీ చెయ్యకపోవడంతో రైతులలే పట్టాలను కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొన్నది. మరికొందరు రైతులు పట్టాలు కిరాయికి తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేవారికి పట్టాల కొనుగోలుకు కూడా వాళ్లకు ఇచ్చే వాటాలో జమచేస్తుంది. అలాంటప్పుడు కొనుగోలు కేంద్రాల వాళ్ల ఏమైనా రైతులకు ఇచ్చారా లేదా అనేది అరాతీసే తీరిక అధికారులకు లేదు. ఎందుకంటే అసంఘటితంగా ఉండే రైతులు ప్రశ్నించరు గనుక.

అనేక ఏండ్లుగా పాతవారే కొనుగోలు కేంద్రంలో వాళ్లే కొనటం జరుతుంటే ఇన్ని సంవత్సరాలలో ఎన్ని టార్బర్లు కొనుగోలు చేశారో అనేది కొనుగోలు కేంద్రం వద్దనే బోర్డుపెట్టాల్సి ఉండే, టార్బళ్లకు ఎంత పర్సంటేజి ఇస్తున్నారో రైతులకు తెలిసి ఉంటే కొనుగోలు కేంద్రంవాళ్లను నిలదీసే అవకాశం ఉంటుంది. అసలు భూమి ఉన్న రైతుల్లో 80శాతం కౌలుకే ఇచ్చారు. ముందుగానే కౌలు తీసుకున్నారు ఎందుకంటే పంట సరిగాపం డకపోయినా వర్షాలవల్ల నష్టం వచ్చినా కౌలు రైతు తగ్గించి ఇచ్చే ఆస్కారం ఉండటంతో ముందుగానే కౌలు తీసుకున్న తర్వాతనే ఇచ్చుడు. దీంతో పంటనష్టం జరిగితే మునిగేది కౌలు రైతే. ప్రభుత్వం ఇచ్చే రైతు బంధు 10 వేలు ఒక్క పంటే పండేది కాని ప్రభుత్వం ప్రజలసొమ్మును ఎకరానికి 10 వేలు ఇస్తున్నది. మరోవైపు కౌలు రైతు నుండి 10వేల నుండి 12వేలవరకు తీసుకుంటున్నారు. అసలు భూమిని ఉన్న రైతు చమటోడ్చకుండానే ఎకరానికి 20 నుండి 22వేల వరకు లాభపడుతుండగా కౌలు రైతు ప్రకృతి పై భారం మోపి పంటలు పండించాల్సి వస్తుంది. ప్రకృతి కన్నెర్ర చేసినా, రోగాలు వచ్చినా నిండా మునిగేది ఈ కౌలు రైతే. ఈ రైతులను అదుకునే ప్రభుత్వాలు లేవు. దీంతో కైలురౌతులు అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. వానలు పడుతున్న తరుణంలో కోతకు సిద్దంగా ఉన్న వరిపంటను కోద్దామంటే ఈ చిరుజల్లులు అపై మబ్బులు ఉండటంతో వరికోతకురైతులు బయపడుతున్నారు. ఎండకొట్టేది ఎప్పుడు ధాన్యంను అరబోసేది ఎప్పుడు తేమశాతం వచ్చేది ఎప్పుడు కాంటాలు పెట్టేది ఎప్పుడో అర్థం కావడంలేదని రైతులుతమ అవేదనవ్యక్తం చేస్తున్నారు. ఎండలు రాక ఇట్లనే మబ్బులు ఉండి చిన్నపాటి వర్షాలు ఇలానే ఉంటే పూర్తిగా దెబ్బతినేది మాత్రం కౌలు రైతులే.

# కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

మహిళల సంప్రదాయ ఊరేగుతూ టపాసులతో పండుగ వాతావరణం నెలకొల్పారు. అనంతరం కొమురయ్య విగ్రహన్ని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం సభాధ్యక్షతన కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గవ్వల నర్సింహులు జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈసందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కొమరయ్య ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో నిలిచిందాన్నారు. భూస్వామ్య ఆధిపత్యం వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి వటేల్, పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా సోరాడారని గురు చేశారు. తెలంగాణ గొల కురుమల సంకేమానికి,పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ గొల్ల కురుమల సంక్షేమానికి ప్రబుత్వం కట్టుబడి ఉందన్నారు. గోర్రల స్కీమ్ చూసి ఇతర రాష్ట్రాల వారు కేసీఆర్‌ను ప్రశంసిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు మెడికల్ కాలేజి ఏర్పాటుకు కేసీఆర్ దృష్టికి తీసుకెల్లానాన్నరు. దిడ్డి కొమరయ్య జాతి కోసం పోరాటం చేశారని ఆయన జీవితం అందరికిస్ఫూర్తిదాయకం అన్నారు. నిస్వార్థంగా సంఘం కోసం, సమాజం కోసం, పేద ప్రజలకోసం, బడుగు బలహీన



వర్గాల కోసం, మనం పోరాటం చేసినప్పుడే దిడ్డి కొమురయ్యకు మనం ఆర్పించే నిజమైన నివాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం కురుమ సంఘానికి అన్ని విధాల కృషి చేస్తామన్నారు. కొమురవెళ్ళి ఆలయాన్ని అభివృద్ధి చేసింది. కేసీఆర్ మాత్రమే అన్నారు. 11 వేల కోట్లతో గొర్రల పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్ర ప్రబుత్వం అధికారికంగా కొమరయ్య విధాల కృషి చేస్తామనా కొమరవెళ్ళి ఆలయాన్ని అభివృద్ధి చేసింది కేసీఆర్ మాత్రమే అన్నారు. 11 వేల కోట్లతో గొర్రెల పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్ర ప్రబుత్వం అధికారికంగా కొమరయ్య జయంతి, వర్ధంతి నిర్వహిస్తామన్నారు. 10 కోట్లతో హైదరాబాద్ లో కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత, గోరట్ల మాదవ్, ఎగ్గె మల్లేషం మాట్లాడుతూ. సబ్బండ వర్గాలు పేద ప్రజల పిల్లల చదువు కోసం ప్రబుత్వం రాష్ట్రంలో 13 వందల గురుకుల పాఠశాలలను, కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించింది కేసీఆర్ మాత్రమే అన్నారు.

ప్రతి ఒక్కరూ సామాజిక పరివర్తణం కోసం పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, సర్పంచ్‌ల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, జుకంటి రవీందర్, టీపీసీసీ మెంబర్ బంద్రు శోభారాణి, విగ్రహా కమిటీ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, గొర్ల కాపరి సంఘం జిల్లా అధ్యక్షులు జెల్లీ నర్సింహులు, ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు జుకంటి ఉప్పలయ్య, ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కుళ్ళ సిద్దులు, వట్టిపల్లి రాజు, జెట్ట బాలనర్సయ్య, కుండే సంపత్, బందెల సుభాష్, కౌడే మహేందర్,మల్లెల శ్రీకాంత్, కుళ్ళ నర్సింహులు,కుళ్ళ వెంకటేష్, వట్టిపల్లి రాములు, లక్ష్మణ్, మల్లేష్, శ్రీశైలం, సంపత్ పాల్గొన్నారు.

# వచ్చేఎన్నికల్లో నల్లగొండ ఎమ్మెల్యేగా పోటీ

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన నల్లగొండ నియోజకవర్గ ప్రజలను మరువనని వారికి నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని డ్రా ద్వారా ఇవ్వాలన్నారు. టీఆర్ఎస్ వాళ్లకు మాత్రమే ఇస్తే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నల్లగొండలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తనకు ఫోన్ చేస్తున్నారని, వారిని అన్ని విధాల ఆదుకుంటానని అన్నారు. జనవరి నుంచి రెగ్యులర్‌గా నల్లగొండలో పర్యటిస్తానని తెలిపారు. తెలంగాణ కోసం తాను మంత్రి పదివిని వదిలేశానని, తనకు పదవులు ముఖ్యం కాదన్నారు. కేసీఆర్ దత్తత తీసుకున్న నల్లగొండలో డబుల్ బెడూంలు ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఇండ్లు కోల్పోయినవారికి నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. ఎమ్మార్పి కాలువ నీటి విడుదలకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు. నల్లగొండలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాజెక్టుల విషయంలో నిధులు ఎందుకు మంజూరు చేయడంలేదో చెప్పాలనిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్లగొండ జెడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స ర్యాలీని పరిశీలించిన జీఎం పర్సనల్

*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ నాల్గవ రోజు కార్యక్రమాలనుజీఎం పర్సనల్ బసవయ్య పరిశీలించారు. అసూయ, ద్వేశం, స్వార్థం లేకుండా సత్రవర్తనతో మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ర్యాలీని ఆయన పరిశీలించి వారితో మాట్లాడారు. అనంతరం స్కౌట్ జెండాను ఎగురవేశారు. 6వ సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీని కొత్తగూడెంలో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు., విద్యార్థులు, పిల్లల్లో మంచి అలవాట్లు పొందడానికి, క్రమశిక్షణ అలవర్చుకోవడానికి, లీడర్లుగా తయారవడానికి ఈ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సుశీల్ కుమార్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ భాస్కర్, ఏఎస్‌వోపీ సాయినిరంజన్, వెంకటస్వామి, కొమరయ్య, ఏరియా రోవర్ స్కౌట్ లీడర్లు, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్‌లు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయం అందించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఓ నిరుపేద కుటుంబాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొరపోలు రాములు ఇల్లు ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. రాష్ట ప్రభుత్వం నుంచి కూడా బాధిత కుటుంబం ఇల్లు కట్టుకునేందుకు సహాయం ఇప్పిస్తామని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పగుట్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ రాసూరి గంగ రాజు, ఎంపిటీసీ జి.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మృతి పార్టీకి తీరని లోటు

### ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

మండలంలోని మైనంపల్లి మాజీ సర్పంచ్ రమావతు లక్ష్మణ్ నాయక్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, ఆదివారం శక్రు తండాలో లక్ష్మణ్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పించారు, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ నాయక్ మృతి బాధాకరమన్నారు, ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు ఉన్నారు, తదితరులు ఉన్నారు,

## పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న జేపీసీ దీక్ష

*రాజాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యంమేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు 124 వ రోజు అదివారం చుట్టుఉన్నగ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష లో రఘునాథపురం ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, చిన్నగౌరయిపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు ,మాజీ ఎంపీటీసీ బల్లకౌసల్య , కలకుంట్లకొమురయ్య ,మరమైన సోమయ్య, చల్లురు చిన్న పోచయ్య ,సామల భాస్కర్, బూరెల మల్లేశం ,బండారి రాజు ,యస్.కె. హుసేన్, పులి నవీన్ ,ఉచెంత్తలనర్సి ంహ్మాలు, లెల్లపాటినర్సి రెడ్డి, నల్ల అశోక్, కటకంగణేష్, మీసాపోషయ్య ,సిస శ్రీపతిగౌడ్ ,గుజ్జశ్రీను పాము సత్తయ్య, చిన్నంకిరణ్ కుమార్ రెడ్డి, ఆడెపు శ్రీశేలం, మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ శంబు లింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం పలువురు చందాలు

*అర్వపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కోడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ శంబు లింగేశ్వర దేవాలయం పునర్నిర్మాణం కోసం పలువురు చందాలను ఆదివారం అందజేశారు. రెండు కోట్ల తో శంబు శంబులింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం జరుగుతుందని గ్రామస్తులు, భక్తుల సహకారంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారన్నారు. ఈ నిర్మాణం కోసం సామ అభిషేక్ రెడ్డి, చైతన్య దంపతులు 5లక్షల 116, బూర నర్స య్య, గౌడ్,అనిత దంపతులు మూడు లక్షలు, దేశ గాని పాపయ్య గౌడ్, చంద్రకళ దంపతులు 1,50,000, మారోజు బ్రహ్మచారి 3,16,666, బాకు మల్లయ్య 50,000 చందాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసం హరిబాబు, సర్పంచ్ గుయ్యని బాబు, డాక్టర్ రాము, బిక్కి రమేష్, మోహనా చారి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

*సూర్యాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

యువత స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా ఉపాధి పొందాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీమార్ట్ పక్కన గల ఎవలస్ హెయిర్ సెలూన్ ను ప్రారంభించి మాట్లాడారు. యువత ఉద్యోగాల కోసం చూడకుండా తన సొంత కాళ్ళ మీద బతికే విధంగా స్వశక్తితో ఎదగాలని కోరారు. వినియోగదారుల మన్ననలను పొంది మరింత ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నాగల వాసు సత్యనారాయణ రెడ్డి, నిర్వాహకులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు సైనిక భవన్ ప్రారంభోత్సవం

*నల్లగొండకలెక్టరేట్,11డిసెంబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణం పానగల్ రోడ్డు శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం దగ్గర సైనిక భవన్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి 12 సోమవారం సైనిక భవన్‌ను ప్రారంభించనున్నట్లు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎండి మక్బూల్ అహ్మద్ తెలిపారు. నల్లగొండ జిల్లాలోని మాజి సైనికులు,అమర సైనికుల కుటుంబాలు భవన ప్రారంభోత్స వంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చల్లురులో కురుమల ప్రదర్శన

*రాజపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

ఆలేరులో జరిగే కురుమల బహిరంగ సభ, కొమురయ్య కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆదివారం చల్లూరు కురుమ సంఘ బంధు సోదరులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు.

# శ్రీ స్వామివారి సేవలో భక్త జనులు

*రాజాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సంకటహర చతుర్థి విశేషమైన రోజు కావడం వల్ల భక్తులు ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. క్యూలైన్లు ,ప్రసాద కౌంటర్ల వద్ద, శివాలయం వద్ద, విష్ణు పుష్కరిణి, తలనీలాల సమర్పణ ,మొక్కు కళ్యాణాలు, వ్రత పూజలు పలుచోట్ల భక్తులతో కిక్కిరిసిపోయింది ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఈవో గీత ఆధ్వర్యంలో ఆలయ అధికారులు తగు చర్యలు చేపట్టారు.దేవరకొండశ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్స వం పోస్టర్ ఆవిష్కరణదేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14 ,15 ,16 తేదీలలో జరిగే 36వ మండల పూజ మహోత్స వం కార్యక్రమానికి అయ్యప్ప స్వాములతో పాటు దేవరకొండ పట్టణం, వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురు స్వామి పిలుపునిచ్చారు, ఆదివారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్స వం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షులు నాగేశ్వరరావు గురు స్వామి , ట్రస్ట్ సభ్యులు రాచమల్ల వెంకటేశ్వర్లు గురు స్వామి, మార్రాకుల సురేష్ గౌడ్ గురు స్వామి, కడారి తిరుపతయ్య యాదవ్ గురుస్వామి, పందిరి వెంకన్న గురుస్వామి, కృష్ణయ్య, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు, టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా ఉత్తమ్ పద్మావతి ఎన్నిక పట్ల హర్షంమోతె: టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం తన నివాసంలో కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువజన కాంగ్రెస్ ర్రాష కార్యదర్శిగా కొర్ర రామ్ సింగ్ నాయక్ నియామకం

*దేవరకొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామానికి చెందిన కొర్ర రామ్ సింగ్ నాయక్ నియామకమయ్యారు, ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాదులో జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గంలో ఎన్నుకున్నట్లు ఆదివారం రామ్ సింగ్ తెలిపారు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగార్జునసాగర్ ఇన్చార్జిగా కొనసాగుతున్న రామ్ సింగ్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి శనివారం ప్రకటన జారి చేశారు, రాష్ట్ర స్థాయిలో 19 మంది కార్య దర్శులను నియ మించగా నల్లగొండ జిల్లా, దేవరకొండ నుంచి రామ్ సింగ్ నాయక్ ప్రాతినిధ్యం వహించ నున్నారు, 2010 లో ఎన్ ఎస్ యు ఐ దేవరకొండ మండల ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన రాంసింగ్ 2012- 2015 వరకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గా , 2016- 2018 వరకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ గా, 2018- 2020 వరకు ఎన్ఎస్ యుఐ జాతీయ ప్రొహిబిషనరీ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వర్తించారు, 2020 లో జరిగిన యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు, ప్రస్తుతం నాగార్జున సాగర్ , మర్రిగూడ యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జి సురభి, కాలీద్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ కు రాంసింగ్ కృతజ్ఞతలు తెలిపారు,

## శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

*దేవరకొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 ,15 ,16 తేదీలలో జరిగే 36వ మండల పూజ మహోత్స వం కార్యక్రమానికి అయ్యప్ప స్వాములతో పాటు దేవరకొండ పట్టణం, వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురు స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్స వం పోస్టర్ ఆవిష్కరించి



మాట్లాడారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షులు నాగేశ్వరరావు గురు స్వామి , ట్రస్ట్ సభ్యులు రాచమల్ల వెంకటేశ్వర్లు గురు స్వామి, మార్రాకుల సురేష్ గౌడ్ గురు స్వామి, కడారి తిరుపతయ్య యాదవ్ గురుస్వామి, పందిరి వెంకన్న గురుస్వామి, కృష్ణయ్య, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రామ్మూర్తి దంపతుల పెళ్లి రోజు వేడుకలు

*సూర్యాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, గాయత్రి దంపతుల పెళ్లిరోజు వేడుకలను ఆదివారం రాత్రి వారి నివాసంలో మైనార్టీ నాయకులు సాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్ మాట్లాడుతూ తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ రామ్మూర్తిగాయత్రి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, బిఆర్ఎస్ నాయకులు జీడీ బిక్షం,బావ్ సింగ్, కుమ్మరి కుంట్ల లింగయ్య, గుడిపూడి వెంకటేశ్వరరావు,రంగినేని లక్ష్మణరావు,పోలగాని నర్స య్య యాదవ్, రవీందర్ రెడ్డి, రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్థి సందర్భంగా గణపతి హోమం

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 11 ప్రభాతవార్త*

యాదాద్రి కొండపై అనుబంధ ఆలయం అయిన శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం శివాలయం నందు ఆదివారం ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారికి సంకష్ట చతుర్థి సందర్భంగా గణపతి హోమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయాన్ని శ్రీ స్వామి అమ్మవార్లను శివ కుటుంబాన్ని స్ఫటిక లింగాన్ని అందమైన పూలమాలలతో అలంకరించారు.

## కొమురయ్య జీవితం తెలంగాణ సమాజానికి ఆదర్శం

*రాజపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు దిడ్డి కొమరయ్య కాంస్య విగ్రవిష్కరణ సభ ఆదివారం ఆలేరు పట్టణంలో జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కొమరయ్య విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజం దిడ్డి కొమరయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చీర మహిపాల్, వట్టిపల్లి వెంకటయ్య, రావుల ఉపేందర్, జానకి రాములు, బర్మా శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని నిజామాబాద్ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేశారు.

# ఆసరా పెన్షన్లు రూ.6 వేలు ఇవ్వాలి

**తిరుమలగిరి డిసెంబర్ 11 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్‌దారులకు పింఛన్లు నెలకు రూ.6 వేలు ఇవ్వాలని మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడినల్లగొండ జిల్లా ఇంఛార్జ్ కందుకూరు సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాల్టీకేంద్రంలో ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో రాఘవేంద్ర జూనియర్ కాలేజీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పెన్షన్‌దారులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేనేత, గీత కార్మికులు, హెచ్‌ఐవి, బోదకాల బాధితులకు అందరికీ పింఛన్లు పెరుగుతున్న నిత్యావసర ధరలకు ఏ మాత్రం సరిపోవడం లేదని, అందుకోసం నెలకు రూ.6 వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ ఎత్తివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ.17ను రద్దు చేయాలని, వికలాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఉమ్మడి



నల్లగొండ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను మాదిగ, విహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, మండల ఇంఛార్జ్ తొగరి మల్లేష్, లోడే మల్లేష్, పంగాల సైదులు, చాగంటి శోభన్‌బాబు, పోతరాజు వెంకటయ్య, వేముల రజిత, చీమల కొమరమ్మ, సిరివేరు ఎల్లమ్మ, గొలుసుల మల్లయ్య, మమత, రేణుక, రతన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి ఉత్తమ్

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ పోరెడ్డి సత్య నారాయణరెడ్డి కుటుంబాన్ని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. సత్య నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, నూకల సుగుణమ్మ, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికొండ అజయ్, ఇనపాల పిచ్చిరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, జంగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి జిల్లా కౌన్సిల్ సమావేశానికి తరలిన నాయకులు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



జిల్లా ఐఎన్‌టియుసి కౌన్సిల్ సమావేశానికి నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు, కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నియోజక వర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్ మాట్లాడుతూ జిల్లా కౌన్సిల్ సమావేశానికి తరలినఐఎన్‌టియుసి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలందరికీ పేరు పేరుగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపిన అంశాలకు కట్టుబడి ఐఎన్‌టియుసి బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్‌రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సయ్యద్ ముస్తాఫా, రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ఐఎన్‌టియుసి గరిడేపల్లి మండల అధ్యక్షులు గునగంటి వెంకటరెడ్డి, పెట్టి వెండర్స్ యూనియన్ అధ్యక్షులు జాన్ సైదా, నేరేడుచర్ల మండల అధ్యక్షులు నన్నెపంగ శ్రీనివాస్, కాల్వ పెద వెంకటేశ్వరరావు, రాజీవ్ గాంధీఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్, కస్తాల రవీందర్, రెడపంగు రాము, ట్రాలీ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గోపయ్య, జిల్లా కోశాధికారి కత్తుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**నడిగూడెం డిసెంబర్ 11 ప్రభాతవార్త**

వ్యవసాయ కార్మికులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. ఈ నెల 12 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కనీస సౌకర్యాలులేక వ్యవసాయ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంవత్సరానికి 200 రోజులు ఉపాధి పని కల్పించాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజుకు రూ.600లు వేతనం ఇవ్వాలన్నారు. జాబ్‌కార్డ్ ఉన్నప్రతి ఒక్కరికీ నెలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. బిసి బంధు, కూలీ బంధు పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అబ్రహాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కావేరి వైద్య చికిత్సకు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేయూత

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, తమ్ముడిని కోల్పోయి తీవ్ర గాయాలపాలైన కావేరి వైద్య చికిత్స కోసం ఆదివారం నకిరెకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని కావేరి తల్లికి అందజేశారు. రోడ్డు ప్రమాదంలో కావేరి పక్కటెముకలు, వెన్నుపూస విరిగి ప్రాణాపాయస్థితిలో హైద్రాబాద్ మాక్స్‌క్యూర్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుంది. చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకొని ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ముమ్ముందు కూడా సహాయంగా ఉంటామని తాము గత రెండు సంవత్సరాలుగా ఒక గ్రూప్‌గా ఏర్పడి ప్రతినెల రూ.200లు చొప్పున



విరాళంగా జమ చేస్తూ ఆ పదలో ఉన్న వారికి ఈ విధంగా సహాయ సహకారాలు అందజేస్తున్నామని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, శ్రీకాంత్‌లు పేర్కొన్నారు.

# జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్‌లోని ఒక ప్రభుత్వ హాస్పటల్‌లో రక్తం అత్యవసరంగా కావాలని సమీర్ జన చైతన్య ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ నిర్వాహకులు పినపరాళ్ల వంశీ, పార సాయి, పిల్లి శివశంకర్‌లు తక్షణమే స్పందించి డోనర్స్‌తో మాట్లాడి పంపిస్తామన్నారు. ట్రస్ట్ ఫౌండర్ వంశీ ఇమ్రాన్‌తో మాట్లాడి హాస్పటల్ వద్దకు పంపించి ఓ పాజిటివ్ బ్లడ్‌రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తం చెట్లకు కాసేది కాదు.. మెడికల్‌షాపుల్లో దొరికేది కాదని మనిషిలో మాత్రమే ఉండేది రక్తం, మనిషి మాత్రమే ఇవ్వగలిగేది రక్తం అని తెలిపారు. చేయి చేయి కలుపుదాం, చేతనైన సాయం చేద్దాం అని పిలుపునిచ్చారు.

# ఘనంగా సన్మానం

**దామరచర్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన కేతావత్ శంకర్‌నాయక్‌ను ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు గాజుల



శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రెండవసారి శంకర్‌నాయక్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఆయన పనితనానికి నిదర్శనమన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేసిన ఘనతశంకర్‌నాయక్‌దే అన్నారు. పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఆయన మార్గదర్శకంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జనార్ధన్ నాయక్, లింగానాయక్, మాజీ ఎంపిటిసి నెహ్రూ నాయక్, మైనార్టీ నాయకులు ఎండి.సద్దాం, బత్తుల శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**తిరుమలగిరి డిసెంబర్ 11 ప్రభాతవార్త**

మున్సిపాల్టీ కేంద్రంలో లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ కుమారుడు జలగం సాయి కుమార్‌గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం 20 మంది ముస్లిం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. సులభ్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్న సిబ్బందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు జలగం రామ చంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం నేటి తరంలో చాలా పుస్తకాలు ఉండటం, దానిలో భాగంగా విద్యార్థులకు బ్యాగులు లేక, చేతిలో పట్టుకోరాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను చూసి బ్యాగులు పంచుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి గాదరబోయిన సురేష్ యాదవ్, దేవులపల్లి గణేష్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.




# చైర్మన్ ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన టిఆర్ఎస్ నాయకత్వం

**దామరచర్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త**



తెలంగాణ వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి మండల టిఆర్ఎస్ నాయకులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. మండలపార్టీ అధ్యక్షుడు దుర్గంపూడి నారాయణరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు తరలి వెళ్లి పూల మాలలతో, శాలువాలతో ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.అనిమిరెడ్డి, సోము సైదిరెడ్డి, హాతీరాం, రవితేజ, నాగుల్‌మీరా, బాల సత్యనారాయణ, గోపి, గణపరపు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్లను 6000 రూపాయలకు పెంచాలి

*తుంగతుర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



ఆసరా పెన్షన్లతోపాటు సామాజిక పెన్షన్లను 6000 రూపాయలు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం ఖాసీం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి. ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. నేడు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా సామాజిక, ఆసరా, వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిరసన దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు పెన్షన్లు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల గ్రామ శాఖ నాయకులు రవీందర్, కరుణాకర్, చిత్తలూరి సత్తయ్య, మైసయ్య, సురేష్, జక్కుల రాజేశ్వరి, పాపిరెడ్డి, పిచ్చయ్య, యాదయ్య, ఐలమ్మ, మంగమ్మ ,లచ్చినరసు అబ్బయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం 65 ఏళ్ల ఉద్యమ యాత్ర కార్యక్రమంను జయప్రదం చేయండి

*నూతనకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



ఈ నెల 13న హైదరాబాదులోని సుందరయ్య కళానిలయంలో నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 65 ఏళ్ల ఉద్యమ యాత్ర సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మాత్యులు వి. శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యే ఈ కార్యక్రమంనాకు వివిధ సంఘాల నాయకులు గీతా కార్మికులు గౌడ విద్యార్థి మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. 1957లో మొదటి రాష్ట్ర మహాసభ జరుపుకొని 65 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నాటి నుండి నేటి వరకు సంఘం చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు నెమరు వేసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నాం అని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

*నడిగూడెం డిసెంబర్ 11 ప్రభాతవార్త*



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. మండలకేంద్రమైన నడిగూడెంలో ఆదివారం జరిగిన టియుడబ్ల్యుజె హెచ్143 సభ్యత్వ నమోదును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. అర్హులందరికీ డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి రూ.3 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరయ్యేలా చూస్తానన్నారు. వచ్చే జనవరి 8, 9, 10 తేదీలలో హైద్రాబాద్‌లో రాష్ట్ర మహాసభలనునిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించినట్లు, జర్నలిస్టులంతా సభలకు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతా సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన అతిథులను నడిగూడెం మండల పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజెహెచ్ 143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శి హరికిషన్, జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్, అక్రిడేషన్ కమిటి సభ్యులు శ్యాంసుందం రెడ్డి, ప్రెస్‌క్లబ్‌అధ్యక్షులు దున్నా శ్రీనివాస్, నర్సింహారావు, పాత్రికేయులు మహ్మద్ అఫ జల్, బాలకృష్ణ, వీరాంజనేయులు, మోత్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని

*నూతనకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

ఈ నెల 24న ఆత్మకూరు మండలం పరిధిలోని కందగట్లలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కౌన్సిలింగ్ జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జనరల్ కౌన్సిలింగ్ సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు విద్యుత్ మీటర్ల ను పెట్టే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు స్వామినాథన్ సిఫార్సును అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా



ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, పిడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, సీపీఐ న్యూడెమోక్రసీ నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం శ్రీను,ముండ్ల మల్లయ్య,హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మూరగుండ్ల మధు,సంజీవ, మణి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్

*అర్వపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్ నూతన గృహ ప్రవేశం, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో జాజిరెడ్డిగూడెం మండల జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ ఆదివారం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, నాయకులు కాపా వెంకటేశ్వరరావు,దావుల లింగయ్య, దాసరి ఉషయ్య, బైరబోయిన భూమయ్య,మొరిశెట్టి యల్లేశ్,డా, కామేశ్వరరావు, మేకల సంతోష్, వాకిటి నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ పండగ

*నాగారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా ఆమ్లెట్ గ్రామమైన విజయనగర్ కాలనీలో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనం వండి ముత్యాలమ్మకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కరుణాకర్, ఉపసర్పంచ్ వీరారెడ్డి, గ్రామ పెద్దలు చిన్న పిచ్చిరెడ్డి, భయం లింగయ్య, కడారి లింగయ్య, కొని రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కోట సోమలింగం, జలంధర్ సుజాత ,లక్ష్మమ్మ, మంజుల, విజయ, పద్మమ్మ, సుగుణమ్మ, లక్ష్మమ్మ, అరుణ, కమలమ్మ ,ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

*అర్వపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తిమ్మాపురం శివారులో ఉన్న అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ద్వాదశ ఆదిత్య క్షేత్రం రోజు ఆదివారం కావడంతో భక్తులు పోటెత్తారు. స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం, అర్చన, అలంకరణ నిర్వహించారు. అనంతరం మహా మహా సౌర యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోశిక వెంకటేశ ం-గాయత్రిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉప్పు ఆంజనేయులు, జెల్లా మురళి, ఉష్కాగుల నాగరాజు, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోరెం వెంకటొండ్డి, బోరెం రాజశేఖర్, గంట నాగరాజు, లోడె మల్లేశం, బొబ్బిళ్ల సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శ్రీశైలం, సుక్క సుదర్శన్, ఆలయ అర్చకులు ఓంకారశాస్త్రి తదితరులున్నారు.

# బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు దేశంలో మంచి ఆదరణ లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచు బిజెపి సీనియర్ నాయకులు గడ్డం స్వామి ఆ గ్రామ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారన్నారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాలను ప్రభావితం చేసి, దేశంలో తమ సత్తాను చాటేందుకు సిఎం కేసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతన్నాని, ఇందుకు ప్రతి ఒక్కరు మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దోనూరి శ్రావణి, బిఆర్ఎస్ నాయకులు గడ్డం లింగయ్య, చేరిన వారిలో మొగుదాల శివశంకర్, మర్రి కృష్ణ తదితరులున్నారు.

# గీత పనివారల సంఘం కౌన్సిల్ సభ్యులుగా పల్లె శంకరయ్యగౌడ్

*చండూరురూరల్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలం బంగారుగడ్డ గ్రామానికి చెందిన పల్లె శంకరయ్య గౌడ్ గీత పనివారల సంఘం కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. హైద్రాబాద్‌ఉప్పల్ ఫిదాజిగూడలో శనివారం జరిగిన ఆ సంఘం ద్వితీయ మహాసభలలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ అన్ని విధాల పని చేసి సంఘం బలోపేతానికి కృషాచేస్తానని అన్నారు.

## వెంచర్లకు రాజకీయ రంగులు

**- అనుమతులు లేకుంటే ముడుపులు ఇస్తే చాలు**

**- రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు రాజకీయ నేతల ఒత్తిళ్లు**

**- అధికారుల నిర్లక్ష్యానికి కారణమేమిటో?**

*కురవి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

కొంతమంది మండల కేంద్రంతో పాటు గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో ప్రభుత్వానికి రుసుములు చెల్లించి భూములను రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లుగా చేసి విక్రయాలు జరుపుతున్నారు. అయితే గత కొంతకాలం క్రితం ఓ పార్టీకి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులను వివిధ కారణాల పేర్లు చెప్పి అధిక మొత్తంలో వారి నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఇప్పటికే మండలంలో చర్చించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన మరో ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులతో కలిసి మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తుల నుండి గత కొన్ని రోజుల క్రితం కొంత నగదు ఇవ్వాలని కోరగా అందుకు నిరాకరించడంతో పంట భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా మండలంలోని కురవి, కందికొండ, చింతపల్లి, బలపాలతో పాటు మిగతా గ్రామాలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల దగ్గర నుండి ఎకరాల కొద్దీ భూములు కొనుగోలు చేసుకొని ఆ భూములలో ప్లాట్లు చేశారు. దీంతో ఆ వ్యాపారస్తులకు కూడా ఆ భూములతో మూడు పువ్వులు ఆరు కాయలులాగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల నుండి ఇంత జరుగుతున్నప్పటికి మొదట్లోనే ఇలాంటి వెంచర్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే దానిపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడెందుకు వేసిన వెంచర్లకు అనుమతులు లేవని కొందరు ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది వ్యక్తులకు నగదు రూపంలో ఇచ్చిన ముడుపులు ఇప్పుడు మాకు కూడా ఇవ్వాలని డిమాండు పెరుగుతుండడంతో ఆ పార్టీలో ఉన్న నాయకుల మధ్య ఉన్న బేధాభిప్రాయాలే ఇందుకు కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికి అరికట్టాల్సిన అధికారులే చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## పేరుకే మినరల్ అంతా కలుషితమే

**- అనుమతి లేకుండా నడుపుతున్న వాటర్ ప్లాంట్లు**

**- ప్రజల జీవితాలతో చెలగాటం**

**- ధనార్జనయే ధ్యేయంగా వాటర్ ప్లాంట్ల యజమానులు**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

*మరిపెడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

ఎవ్వరికేమైనా గాని మనం బాగుంటే చాలు. వ్యాపారం బాగా రాణిస్తే చాలనే ధోరణితో వాటర్ ప్లాంట్ల వ్యాపారులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారు. ప్రజారోగ్యంపై పట్టింపే లేదు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ధనార్జనయే ధ్యేయంగా చేసుకొని ప్రజల ఆరోగ్యంతోనే వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైనా మినరల్ వాటర్ ఇప్పుడు పల్లెలతో పాటు గ్రామీణ తండాలను సైతం పాకింది. వాటర్ ప్లాంటు యజమానులకు అధికారుల అండ ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా చెలామణి అవుతున్నారు. వారి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందనడంలో సందేహం లేదు. అధికారులు కాసులకు అలవాటు పడి వాటర్ ప్లాంట్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. అదే అదునుగా భావించిన ప్లాంటు నిర్వాహకులు నిబంధనలు గాలికి వదిలేసి నీటిని శుభ్రపరచడం వడపోతలతో సాంకేతికతలకు తిలోదకాలు ఇస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. డబ్బుకే దాసోహం అవుతున్న ఈ రోజుల్లో పెట్టుబడికి 20 రెట్లు రెట్టింపు వచ్చే వ్యాపారాలకే మొగ్గు చూపుతూ ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్లపై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు అనుగుణంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రెండు ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగానికి చేసిందేమి లేదు

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్**

*మహబూబాబాద్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

కేంద్రంలోని రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ఆర్ఎస్ఎస్ ఆదేశాలను పాటిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని టీఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారిన ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగం, కార్మిక వర్గానికి ఎలాంటి మేలు చేయలేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్‌తో కలిసి జిల్లా అధ్యక్షులు పార్వత కోటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కరోనా కాలంలో అసంఘటిత వలస కార్మికులు సామాన్య, మధ్యతరగతి, పేదలు, కష్టజీవులను ఏమాత్రం ఆదుకోకుండా, వలస కార్మికుల పరిస్థితి కడు దయనీయంగా మారిందని పేర్కొన్నారు. భోజన సౌకర్యాలు లేక వారి ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యాలు కల్పించలేదని, బడా కార్పోరేట్ పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీల పన్ను ఎగవేత చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎండి జబ్బార్, బబ్బూరి వెంకన్న, సయ్యద్ నిజాముద్దీన్, టి. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను కొనసాగించాలి

**- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహిళా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత**

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

ఆరు నుండి ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను కొనసాగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహిళా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాగా సునీత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను ఎప్పటిలాగానే కొనసాగించాలని కేంద్రప్రభుత్వం 6 నుండి 8వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్న కొద్దిపాటి సాయం ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలన నిలిపివేస్తూ కేవలం 9, 10 చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఇస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్. నాగరాణి, జిల్లా కార్యదర్శి జె. యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోలం నర్సయ్య, వాసం నాగేశ్వరరావు, కడారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి వెళ్లిన అయ్యప్పలు

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



గత కొన్ని సంవత్సరాల నుండి కొంతమంది భక్తులు అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు కఠిన నియమాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి సుమారు 100 మంది అయ్యప్పలు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయలు దేరారు. ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు, ఇరుముడి కట్టి సాగనంపారు. ఇరుముడి కట్టుకున్న వారిలో గురు స్వాములు ఎడ్ల రమేష్, మహిపాల్ రెడ్డి, గుండ మధుకర్, చుక్కల మధు, స్వామి, కన్నెస్వామి కుషల్, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులు

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును ఈ నెల 15న వివిధ పాఠశాలలో మధ్యాహ్నం 1 గంట నుండి నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈనెల 19న మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందని టిఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు మచ్చ సోమయ్య, ప్రధాన కార్యదర్శి తాడూరు మాధవాచారి, కోశాధికారి రామసహాయం శ్రీధర్ రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కాంగ్రేస్ పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

*గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:*

ఆర్థికంగా ఆపదలో ఉన్న కాంగ్రేస్‌పార్టి కుటుంబాలకు పార్టి అన్నివిధాల ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, మనోధైర్యంగా ఉండాలని ఇల్లందు నియోజకవర్గ మహిళానాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. మండల పరిధిలోని పుల్లూరు పంచాయితీ సర్వన్ తండా, సీతంపేట గ్రామాలకు చెందిన పార్టి నాయకులు భూక్య వెంకట్రాంనాయక్, ఎర్రనాగుల బాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి సొంతనివాసాలలో కుటుంబాలను ఆదివారం పార్టినాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఒక్కోక్క కుటుంబానికి 50కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందించి పార్టి అన్ని విధాల కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తు ఆర్థికచేయూత అందిస్తుందని, మనోధైర్యంగా ఉండాలని తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు బాణోత్ వీర్యా, అజ్మీర బాబురావు, భూక్య వీరు, తదితరులున్నారు.



## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

*మాడ్గులపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*



గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన ఆదివారం మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. మండలంలో ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోరే భాస్కర్ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. కోరే భాస్కర్ మృతితో ఆగామోత్కూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాజీ సర్పంచ్ మరణవార్త తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ హుటాహుటీన ఆగామోతూ ్కర్ గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరే భాస్కర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి జడ్పీటిసి పుల్లెంల సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునుగోటి యాదగిరి, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, వితంతువులకు దుస్తులు పంపిణి

### .... కాంగ్రెస్ శ్రేణులు

*చండూరు టౌన్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరుమండలం గుండ్లపల్లి గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గురుపాటి గణేష్ విద్యార్థులకు బుక్స్, పలకలు ,పెన్సిల్స్, అందజేశారు. అదే విదంగా వితంతువులకు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కురుపాటి శ్రీను, కటుకూరి రంగారెడ్డి,కురుపాటి లక్ష్మయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పడిపూజా మహోత్సవం

### ...... హాజరైన ఎంపి కోమటిరెడ్డి

*నల్లగొండ టౌన్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం స్వామివారికి మండల పూజ నిర్వహించారు.పూజా కార్య క్రమానికి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు మధ్యకూర్చుని అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డిప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ ఆస్వామివారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, కమిటి నాయకులు కొలనుపాక రవికుమార్,శ్యాగురూజి,కలీపన్ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా విజయవంతం చేయాలి

*చిట్యాల,11డిసెంబర్, ప్రభాత వార్త:*

ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్‌చిట్యాల మండల అధ్యక్షులు పోలేపల్లి సత్య నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొలుగూరి నాగరాజు మాదిగ, ఉప్పాలపల్లి సైదులు మాదిగ, ఏర్పుల నరేష్‌మాదిగ, రుద్రవరంస్వామి మాదిగ, జిట్ట రమేష్ మాదిగ, బాకి గణేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

*వేములపల్లి/మాడ్గులపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు కలిగి ఉండడం ప్రతి పౌరుడి హక్కు అని 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కోసం అందుబాటులో ఉన్న బూత్‌లెవల్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, మాడ్గులపల్లి సీపీఎం మండల కమిటీ సభ్యురాలు తంగేళ్ల నాగమణిలు అన్నారు. ఆదివారం వేములపల్లి మండలం శెట్టిపాలెం మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన నూతన ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి 18ఏళ్లు పూర్తి చేసుకున్న యువతీ, యువకులతో ఓటు నమోదు దరఖాస్తులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగము ఓటర్ నమోదు ప్రత్యేక కార్యక్రమంలో బిఎల్‌ఓలు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో యువతీ, యువకులకు ఉచితంగా బిఎల్‌ఓలు ఓటు నమోదు చేస్తారని విషయం తెలియకపోవడంతో మీసేవా కేంద్రాలకు వెళ్లి డబ్బులు ఇచ్చి నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. బిఎల్‌ఓలు ఓటు నమోదుపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి అందరికి ఓటుహక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివసాయి, సైదమ్మ, వెంకన్న, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సిఐటియు మహాసభలు

*చిట్యాల,11డిసెంబర్, ప్రభాతవార్త:*

దేశ భక్తి పేరుతో ఓట్లు గడించాలని ఉన్న పాలకులు ప్రభుత్వ ఆస్తులను గుండుగుత్తాగా అమ్ముతున్నారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్ ఆవేధన వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సిఐటియు 12వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై





మాట్లాడారు. దేశాన్ని కారు చౌకగా అమ్మి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించే పాలకులకు కేంద్రంలోని మోడి ప్రభుత్వం బొందపెట్టాలని అన్నారు. 8సంవత్సరాల బిజెపి పాలనలో కార్మికులకు , రైతులకు వ్యతిరేక విధానాలను అవలంభించిన పాలకులకు ధీటుగా 2023 ఎప్రిల్‌లో చలో అసెంబ్లీకి పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు. మాజి ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చిట్యాలకు ,సిఐటియు పోరాటాలకు పుట్టినిల్లుగా పేరుందని, అసంఘటిత కార్మికులకు ,హమాలీ కార్మికులకు జరిగిన సమ్మె , ఆంధోళన పోరాటాలలకు ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. మిర్యాలగూడ మాజి శాసనసభ్యలు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడి నాలుగు చట్టాలుగా కుదించారన్నారు. యజమానులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగాఈ చట్టాలు తయారు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు.మహాసభల జెండాను సంఘం రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు ఆవిష్కరించారు. అంతకుముందు చిట్యాల పట్టణ రహదారిగుండా కార్మికులు, కళాకారులు,సిఐటియు నాయకులు ఎర్రజెండాను చేతబూని భారీ ప్రదర్శన చేపట్టారు. చిన్న పాక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్య క్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, నారబోయిన శ్రీనివాసులు, ఎండి సలీ,సైదులు, చింతపల్లి బయ్యన్న,వెంకటయ్య, ప్రమీల,వివిద ప్రజా సంఘాల నాయకులుఅవిశెట్టి శంకరయ్య, పామనగుండ్ల అచ్చాలు,జిట్టా సరోజ, మల్లం మహేష్; అరూరి శ్రీనివాసులు,రాజయ్య, రుద్రారపు సెద్దలు, చంద్రమౌళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

### ....... ఎంపికోమటిరెడ్డి

*నల్లగొండ టౌన్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఆదివారం భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాషపాక కళ్యాణి, కొరివి మహేష్, చెరుపల్లి నిహారికలకు ఒక్కొక్కరికి 75వేల చొప్పున లక్ష 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## శబరిమలై వెళ్తున్న అయ్యప్ప స్వాములు

*సూర్యాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

భక్తి శ్రద్దలతో మాలాధారణ స్వాములు పూజలు నిర్వహించు కొని స్వామి దీవెనలు పొందాలని ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర సహిత, త్రి శక్తి, అయ్యప్ప, ఆంజనేయ స్వామి దేవాలయంలో 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ 41 రోజులు అయ్యప్ప స్వామి మాలాధారణ అనంతరం ఇరుముడికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాల మతాలకతీతంగా అయ్యప్ప పూజలు నిర్వహించుకోవచ్చు అన్నారు. అయ్యప్ప మాల ధారణ వలన స్వాములకు జీవితంలో సత్ప్రవర్తన లభిస్తుందని, జీవన విధానంలో మార్పు వస్తుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ వేసి సత్ప్రవర్తన విధానాన్ని అవలంబించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ఎలిమినేట్ రమేష్, ఎర్రం శెట్టి సతీష్, కేక్కిరేణి శ్రీనివాస్, ఎర్రంశెట్టి లక్ష్మణ్, రేపాల లక్ష్మణ్, రాకేష్ రెడ్డి,చెంచల నిఖిల్, రెండో వార్డ్ కౌన్సిలర్ గౌరయ్య, చెంచల శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి వంశీ, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి దూత ఏసుక్రీస్తు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



ప్రపంచ శాంతి దూత యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని సంఘ కాపరి దేవదానం అన్నారు శనివారం రాత్రి మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి తెలుగు బాప్టిస్ట్ చర్చి సంగంఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష ,ఉపాధ్యక్షులు మీసాల పవన్, పొడపంగి ప్రసాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన, కేక్ కటింగ్ చేసి సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ సృష్టికర్త ప్రభువు యేసుక్రీస్తు అని ఆయన యొక్క పుట్టినరోజు జరుపుకోవడం సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల రమణ దేవయ్య పాస్టర్లు పొడపంగి సునీల్ బాబు, అంతోని, ప్రసాద్ , సంఘ అధ్యక్షులు ఒగ్గు సామెల్ , సంఘ సబ్యులు పొడపంగి సామ్యూల్ ,కొండేటి రత్నం ,మీసాల పిచ్చయ్య మీసాల రాములు ,పొడపంగి జనార్ధన్, పొడపంగి చిన్న ఆనందం, మీసాల యాకోబు పొడపంగి జాషు ,జేమ్స్, లోకేశ్వరి అరుణ, కీర్తి ,స్వాతి, మేరమ్మ, జయమ్మ, సరిత ,పద్మ ,వెంకటమ్మ ,మనెమ్మ,, సంఘ సబ్యులు పాల్గొన్నారు

## శబరిమల స్పెషల్ బస్సు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

శబరిమల అయ్యప్పస్వామి దర్శనం కొరకు దతాయిపల్లి గ్రామానికి చెందిన దేవరుప్పుల మల్లేష్ గురు స్వామి ఆధ్వర్యంలో 36 మంది అయ్యప్ప భక్తులు ఆదివారం యాదగిరిగుట్ట డిపోకు చెందిన సూపర్ లగజరీ బస్సు ద్వారా అయ్యప్పస్వామి దర్శనానికి బయలుదేరినారు. ఈ బస్సులో పుష్ బ్యాక్ సీట్లతో పాటు, ఆడియో, వీడియో సౌకర్యం కలదు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమానాయక్, కో ఆర్డినేటర్ జి.ఎన్.రావ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెద్ది సుక్కయ్య కుటుంబాన్ని పరామర్శించిన దైద

కట్టంగూర్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)

మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ తండ్రి పెద్ది సత్తయ్య ఇటీవల మృతిచెందడంతో ఆదివారం టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి సత్తయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, డిసిసి జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి



చెరుకు సైదులు, జిల్లా నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, చింత వెంకట్‌నర్సు,డాక్టర్ నరేష్, రెడ్డిపల్లి వీరస్వామి, గోగు సైదులు, చిత్తలూరి లక్ష్మీకాంత్, మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా జరుపుల లక్ష్మీతిరుపతి

డిండి, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)



తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ అనుబంధ యువజన విభాగం రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మండలంలోని ప్రతాప్‌నగర్‌కు చెందిన సర్పంచి జరుపుల లక్ష్మీతిరుపతిని నియమిస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సురభి ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి జరుపుల లక్ష్మీతిరుపతి మాట్లాడుతూ తెలంగాణలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తానని,టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువతను పెద్దఎత్తున సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. నీ ళ్ళ,ని ధులు,నియామకాలపేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణలోని ప్రజలను ఘోరంగా మోసం చేసిందని ఆరోపించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈసందర్భంగా తన నియామకానికి కృషి చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సురభి ద్వివేది, అధ్యక్షులు శివసేనారెడ్డి, దక్షిణ తెలంగాణ ఇన్‌చారిజ ఖాలీద్, మాజీ ఎమ్మెల్యే సేనావత్ బాలునాయక్, జిల్లా అధ్యక్షులు రాజారమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అలయ పునరుద్దరణ చేయడం హర్షనీయం

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 11:

అనుముల మండలం పేరూరు గ్రామంలోని అతిపురాతన 1100 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం పునరుద్దరణకు గ్రామస్తులు పూనుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయం జీర్ణోద్దరణ, భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా అలయంలో అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడుతూ గ్రామాల్లో అధ్యాత్మికత వెల్లివిరియాలంటే నూతన అలయ నిర్మాణాలతో పాటు మరుగున పండిన పురాతన అలయాలను పునర్‌నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. అనంతరం



అలయపునర్ నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ చెన్నకేశవ స్వామి



దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు సీఐ అర్కపల్లి అంజనేయులు, రావుల చినబిక్షం, సర్పంచ్ యడవల్లి సుధారాణినాగరాజు, రావుల రాంబాబు, కూరాకుల వెంకటేశ్వర్లు, రాయనబోయిన రామలింగయ్య, గోవనబోయిన పుల్లయ్య, తోట శేఖర్, సంద్రపు పున్నయ్య, పసుల ప్రసాద్, జానపాద రామలింగయయ, బైరు సైదయ్య, యడవల్లి శంకర్, సైదులు, బూడిద పర్వతాలు, అర్కపల్లి శ్రీనివాస్, రాయనబయిన కొండల్, చెన్నబోయిన శ్రీనయ్య, షేక్ అబ్దుల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

డిండి, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)



మండలంలోని చెర్కుపల్లికి చెందిన కబడ్డీ క్రీడాకారులు ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలలో పాల్గొంటున్నారు. ఈసందర్భంగా వారికి పిసిసి డెలిగేట్ డాక్టర్ రవినాయక్ వారికి ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు మంచిగా రాణించి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపును తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో తూం వెంకట్‌నారాయణరెడ్డి, సుమిత్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాణిక్యమ్మ, ఉపసర్పంచి ధర్మానాయక్, మాజీ ఉపసర్పంచి కొర్ర రవి, మల్లారెడ్డి లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## దళితుడిని అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 11:

బాజకుంట గ్రామ సర్పంచ్ సరిత రవీంద్రరెడ్డి దళిత వికలాంగుడిపై దాడి చేసి అవమానపరిచారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు నకిరేకంటి సైదులుమాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నల్ల బ్యాడ్జీలను ధరించి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో మాకు ఎదురు ప్రశ్నిస్తారా అని దాడి చేసి, కులం పేరుతో బూతులు తిడుతూ అవమానించారని, బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే వారిపై అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బూడిద విజయ్‌కుమార్, తక్కెళ్లపల్లి సైదులుమాదిగ, యడవల్లి రంజిత్, సింగారపు నగేష్ లింగంపల్లి



హనుమంతు, వర్షపాక శివ, కొండేటి రాము, పుట్టేపాక యాకోబు, పోలే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల నియమాలను పాటించేలా గురుస్వాములు కృషి చేయాలి

ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

కట్టంగూర్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)



మాల ధారణ ధరించే అయ్యప్ప స్వాములు మాల నియమాలను పాటించేలా సంబంధిత గురు స్వాములు కృషి చేయాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీ సాయిమణికంఠ దేవాలయంలో జిల్లా హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ ఆత్మీయసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మాల ధరించే స్వాములు మాలకు సంబంధించిన నియమాలను విధిగా తూచా తప్పకుండా పాటించేలా సంబంధితకు గురు స్వాములు కృషి చేయాలన్నారు. 2022 సంవత్సరానికి గాను 18వ పడి పూర్తిచేసిన 12 మంది గురు స్వాములను శ్రీసాయి మణికంఠ దేవాలయంలో గురుస్వాములను సత్కారము రక్షా దండన బహుకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సన్మానించారు. శబరిపీఠం స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మేడం విశ్వ ప్రసాద్ విశిష్ట అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బజ్జూరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి పెందోట సోము, బంగారు శిఖరం ప్రధాని సంపాదకులు లక్ష్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, పోగుల నర్సింహ, కృష్ణమూర్తి, పిల్లలమర్రి ఉపేందర్ పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్‌లో నిరంతర పర్యవేక్షణ ఉండాలి

భువనగిరి, డిసెంబర్ 11 (ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో సంబంధిత అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ బాలుర కాలేజీ హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ సరిగ్గా లేకపోతే విద్యార్థులకు సరైన రక్షణ లేకుండా పోతుందన్నారు. విద్యార్థులకు అసాంఘీక కార్యకలాపాల పట్ల కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. హాస్టల్‌లో మద్యం సీసాలు, తినేసిన గుట్కాల ప్యాకెట్లు కనబడడం అంటే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని, ఇలాంటి సంఘటనలు పునావృత్తంకాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతో దూరం నుండి వచ్చి వసతి తీసుకుని



చదువుకుంటున్న విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు బర్రె సుదర్శన్, సుర్పంగ శివలింగం, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కొల్లూరి హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఫొటోలతో వాహనదారులకు జేబుల చిల్లు

మునగాల డిసెంబర్ 11 (ప్రభాతవార్త)

వాహనాలను నిత్యం పోలీసులు ఫొటోలు తీయడంతో వాహనదారులకు జేబులకు చిల్లు పడుతున్న సంఘటన చోటు చేసుకుంది. సర్వీస్ రోడ్డులో హెల్మెట్ వినియోగించడం లేదని, వాహనాలను నో పార్కింగ్‌లో పెడుతున్నారని, ఇష్టానుసారం ఫొటోలు తీసు _న్నారని పలువురు వాపోతునా _ న్రు. దీంతో ఒకే వాహనానికి , వందలాది రూపాయలు జరిమానాలు విధిస్తున్నారని సామాన్యుడికి వీరు వేసే చలానాలు నిత్యం భారంగా మారపోతుందని తెలువున్నారు

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోడెం కృష్ణ ప్రసాద్

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పోడెం కృష్ణ ప్రసాద్ ఎన్నికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేటలో జరిగిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా కృష్ణ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆ సంఘం జనరల్ సెక్రటరీగా రాములు, గౌరవ అధ్యక్షులుగా డీవి. రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బయ్యన్న లు ఎన్నికైయ్యారు. 1983లో వరంగల్ జిల్లాలో ఏర్పడిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అణతి కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తి చెంది గిరిజన సంక్షేమ సంఘంలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గిరిజన శాఖలో తనదైన ముద్ర వేసుకున్న ఏకైక సంఘం గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం. ఈ సంఘం ఆధ్వర్యంలో జీవీకే పాఠశాలలను జీపీఎస్ గా మార్చడం జరిగింది. అన్ ట్రైనిడ్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించడం, పీజీ హెచ్ఎం స్పోర్ట్ మంజూరు, గిరిజన సంక్షేమ శాఖలో ఉధ్యమాలు చే పట్టి 45 జీవోతో సర్వీస్ రూల్స్ ను సాధించడం జరిగింది. అలాగే పధోన్నతులు, బధిలీలు, అనేక అంశాలపై పోరాడటం జరిగింది. పదోన్నతుల సాధన కోసం జీవో 317 రద్దు చేయాలని పిలుపు నివ్వడం మరో ప్రత్యేకం. పోడెం కృష్ణ ప్రసాద్ రెండు పర్యాయాలుగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై అనేక సమస్యలను సాధించేం దుకు ఉధ్యమాలు నిర్వహించారు. ఆయన ఉధ్యమ స్పూర్తిని పరిగణలోకి తీసుకొని యావత్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు తిరిగి ఈయననే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం అభినందనీయం



# జెడ్పి చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపీటీసీలు

## స్పందించిన జెడ్పి చైర్మన్ సీసీ రోడ్లు మంజూరు

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ఏటూర్ నాగారం మండలంలోని ఎంపిటీసీలు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరుతూ ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన జెడ్పి చైర్మన్ ఎంపీటీసీల పరిధిలోని ఒకొక్క ఎంపిటీసీకి రూ. 10 లక్షలు చొప్పునసీసీ రోడ్ల మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే ఎంపిటీసీలు పనలు చేపట్టనున్నట్లు ఎంపీటీసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం ఎంపిటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, ఏటూర్‌నాగారం ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, పర్వతాల భరత్, ఎంపీపి అంతటి విజయ నాగరాజు, చల్పాక ఎంపిటీసీ కోట నర్సింహులు, రొయ్యూరు ఎంపిటీసీ జాడి లక్ష్మీనారాయణ, మల్లేల ఎంపి టీసీ ధనలక్ష్మి మూర్తి, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అండతోనే ముందుకు సాగుతా.....

## - యంయల్ఏ మెచ్చా

*దమ్మపేట రూరల్ ,డిశంబర్11 ప్రభాతవార్త :*

' ప్రజలే నాకు అండ,ప్రజల అండదండలతోనే ముందుకు సాగుతా ' నంటూ అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కొద్దిసేపు ప్రభాతవార్తతో మాట్లాడారు. యంయల్ఏ గా ఫలితాలు ప్రకటించి నేటికి నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆదివారం ఓ ప్రైవేట్ వేడుకలో హాజరైన మెచ్చాతో ప్రభాతవార్త ముచ్చటించగా పలు అంశాలను పంచుకున్నారు. ఖచ్చితంగా ఇదే డిశంబర్ 11, 2018న ఎన్నికల ఫలితాలు ప్రకటించి 13,117 ఓట్లతో అశ్వారావుపేట నియోజక వర్గ ప్రజలు నన్ను తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నుకొన్నారని అన్నారు. ఆనాటి రోజు తలచుకున్నప్పుడు కళ్ళు చెమర్చుకొంటానని, అప్పటి నుండి నేటి వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ ,ప్రజా సంక్షేమ పథకాలను అందించడంలో నావంతు బాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉందన్నారు.రాబోయు కాలంలో కూడా ప్రజల అండతో మరికొన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతానని, ఎప్పటి వలే అందరూ ఆశీర్వదించాలని కోరారు. నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో స్థానిక గాయిత్రీ ఆశ్రమంలో మెచ్చా నాగేశ్వరరావు పేరుతో ప్రత్యేక పూజలు చేశారు. మండల అభిమానులు బాలాజీ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో పదవులతో పెరిగిన జోష్

## మండల అధ్యక్షులు మొగళ్ళపు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీలో పదవులతో కొత్త కళ వచ్చిందని, జోష్ పెరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలువురు కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం పదవులను కట్టబెట్టిందని అన్నారు. ఇందులో కొత్తగూడెం నుండి ఎడవల్లి కృష్ణ, పోట్ల నాగేశ్వరావుకు పదవులు లభించా యన్నారు. సత్తుపల్లికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంభాని చంద్రశేఖర్‌కు అక్కడ విద్యార్థి ఉద్యమ నాయకులు కోటూరి మానవతారాయ్‌కు టిపిసిసిలో చోటు లభించిందన్నారు. భద్రాచలం నుండి ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఎగ్గిక్యూటివ్ కమిటీలో చోటు దక్కిందన్నారు. అదే సందర్భంగ భద్రాద్రి జిల్లాకు ఆయన మరోమారు అధ్యక్షులయ్యారని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుండి ఇటీవల తెరాస నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు సరైన ప్రాతినిధ్యం లభించిందని ఆయన టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్, సత్యవరపు తిరుమల బాలయ్య, మాజీ జెడ్పీటిసి అంకత మల్లిఖార్జునరావు, సుంకవల్లి వీరభద్రరావు, బూసి పాండురంగ, జల్లిపల్లి దేవరాజ్, బండారు మహేష్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పిసిసి జనరల్ సెక్రటరీగా తాటి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటే శ్వర్లును కాంగ్రెస్ అధిష్ఠానం పిసిసి జనరల్ సెక్రటరీగా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు తాటి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పిసిసి జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి ఆయన ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్యఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తాటికి పిసిసి జనరల్ సెక్రటరీగా పదవి రావడం పట్ల అశ్వారావుపేట మం డల కాం గ్రెస్ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకే శవరావు, సుంకవల్లి వీర భద్రం, అంకత మల్లిఖా ర్జున రావు, జల్లిప ల్లి దేవరాజ్, పొట్టా రాజులు తదితరులు తాటిని కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.





# ఆర్ఎంపి, పిఎంపిల మండల కమిటీ ఎన్నిక

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల ఆర్ఎంపి, పిఎంపిల మండల కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. పట్టణంలో జరిగిన ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సత్యవరపు జగదీష్, ఉమ్మడి జిల్లా చిన్ని ఎంఎస్ చిన్ని హాజరు కాగా వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా తెల్లమేకల కృష్ణారావు, కార్యదర్శిగా ఎస్‌కె వలీ, జాయింట్ సెక్రటరీగా వేల్పుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కందుకూరి శ్రీను, కూరపాటి వెంకటేశ్వరావు, తాతారావు, కోశాధికారిగా ఎస్ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఊడ ప్రసాద్, పి ప్రసాద్, గోవిందరాజు,




రాము, ఎ శ్రీను, మోహన్ కృష్ణ, జె బాబూరావు, ప్రచార కార్యదర్శిగా పూనెం పుల్లారావు, ప్రేమ్, భగవాన్, పి సుధాకర్, ఎస్‌కె సిలార్, నాగేంద్ర లను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షున్ని, మండల అధ్యక్షున్ని శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో శంకరావు, సతీష్, వెంకటే శ్వరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి హాకి అకాడమీని సందర్శించిన అన్వర్ ఖాన్

భువనగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

భువనగిరి గ్రాసూట్స్ హాకి అకాడమీని ఆదివారం అంతర్జాతీయ హాకి క్రీడాకారులు అన్వర్ ఖాన్ సందర్శించారు. ఆయనతో పాటు అంతర్జాతీయ హాకి ప్రమోటర్ సి.రాజనాందడి అధినేత హాకి గ్రూప్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా అన్వర్‌ఖాన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరుగుతున్న మాస్టర్ హాకిలో పాల్గొనడానికి వచ్చానని భువనగిరి హామి అకాడమి నిర్వహకుల కోరిక మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. భువనగిరిలో అంతర్‌రాష్ట్ర స్థాయి హాకి ఆటగాళ్లను తయారుచేస్తున్నారని అభినందించారు. రాజానాందరి



మాట్లాడుతూ భవిష్యత్‌లో తనవంతు సహాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి హామి అసోసియేషన్ కార్యదర్శి మరియు అకాడమిక్ నిర్వహకులు ఓవైసి ఖాద్రి పాల్గొన్నారు.

## షర్మిల అంటే కెసిఆర్‌కు భయం

### అందుకే అర్ధరాత్రి దీక్ష భగ్నం

భువనగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల అంటే కెసిఆర్‌కు భయం పట్టుకుందని అందుకే ఆమె దీక్షను శనివారం అర్ధరాత్రి పోలీసులతో భగ్నం చేసి హాస్పిటల్‌లో చేర్పించారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ పేర్కొన్నారు. భువనగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో అతహార్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి షర్మిలమ్మ రాష్ట్రమంతా పాదయాత్ర చేస్తూ కెసిఆర్ నిరంకుశ పాలనను ఎండగడుగూ ముందుకు సాగుతుంటూ జీర్ణించుకోలేని ప్రభుత్వం కుట్రలు చేసి వరంగల్ జిల్లా నర్సంపేటలో షర్మిల బసచేసే బస్సును తగలబెట్టడమే కాకుండా షర్మిలను అక్రమంగా అరెస్టు చేసి పాదయాత్రను అడ్డుకోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హైకోర్టు ద్వారా అనుమతి తీసుకుని పాదయాత్ర కొనసాగించే నేపద్యంలో వరంగల్ పోలీసులు పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోవడాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే అన్నారు. పాదయాత్రకు



అనుమతినిచ్చేవరకు గత రెండు రోజుల క్రితం ఆమరణ నిరాహార దీక్షకు దిగిన షర్మిలమ్మను అక్రమంగా అరెస్టు చేసి ఆస్పత్రికి తరలించిడం ప్రశ్నించే గొంతును నొక్కడమే అని మండిపడ్డారు. కెసిఆర్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రజల పక్షాన పోరాడే గొంతులను నొక్కుతున్నారని ఇదంతా ప్రజలు గ్రహిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెబుతారన్నారు. షర్మిలకు ఏమైనా అయితే దాని పూర్తి బాధ్యతా కెసిఆర్‌దే అని తర్వాత జరిగే పరినామాలకు కెసిఆర్ బాధ్యుడని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయినివాస్, మైనార్టీసెల్ అధ్యక్షులు వాహెద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వావలంబనతోనే సమాజం ఎదుగుదల

భువనగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

మహిళా స్వావలంబనతోనే సమాజం ఎదుగుదల అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి బగవతి కిషన్‌రావు సతీమణి అంజలి కరాడ్ పేర్కొన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని, సామాజిక వర్గమైన మహిళా స్వావలంబనతో పురోగమిస్తుందన్నారు. వ్యాపార రంగంలో వంజరి సామాజిక వర్గం అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం, ఐక్యత, అవగాహన ఎంతో ముఖ్యమని ఐక్యత సహకారం ఉన్నా సామాజిక వర్గాలే వ్యాపారంగా ఎంతో అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. విద్యాపరంగా అవకాశాలు దక్కించుకున్న సామాజిక వర్గం అని భవిష్యత్‌లో అన్ని రంగాల్లో ముందుంటారని ఈ విషయాన్ని గమణించి విద్యాపరంగా వంజరి సమాజం ముందుకు రావాలని అన్నారు. ఆద్యాత్మిక చింతనకు, భక్తిమార్గానికి దగ్గరగా ఉన్న ఏ సమాజమైనా పురోగమిస్తుందన్నారు. ఆదివారం భువనగిరిలో వంజరివాడను సందర్శించి వంజరి కులస్తుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. అలాగే వంజరి వాడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో స్వర్గీయ గోపినాథ్ ముండె జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేరు రామోజి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాలేరు వినోద్, కరిపె నర్సింగ్‌రావు, మాయ శ్రీధర్, కాలియ బాల్‌రాజ్, దేనక రామయ్య నాయకులు మాయ సంజీవ, బెండ శ్రీకాంత్, పెట్టేరు బాలకిషన్, ఆముద గణేష్, నరేందర్, కాలేరు సాయి తదితరులు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా అయ్యప్ప పదునెట్టాంబడి పడిపూజ

బీబీనగర్, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

మండలం కేంద్రంలోని పిఆర్‌జి గార్డెన్‌లో ఆదివారం గురుస్వామి కాసుల సత్యనారాయణ గౌడ్ పదునెట్టాంబడి పడిపూజ మహోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో శరనుగోశలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. గురుస్వామి శివదాసు, శుక్లం చారి నేతృత్వంలో వేధ మంత్రాలు వల్లిస్తూ పడిపూజ శాస్త్రోత్తంగా నిర్వహించారు. అయ్యప్ప దీక్షాదారులు స్వామివారి భక్తిగీతాలు ఆలపించారు. భజనలు, అయ్యప్పనామ స్మరణలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. మహామంగళ హారతి నివేధన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగాని శ్రీనివాస్, బిజెపి నాయకులు పొట్టోల్ల శ్యాంగౌడ్, నాయకులు ఎలుగల నరేందర్, పొట్ట నవీన్, కాసుల రఘునందన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వింకిర్యాలలో చెరు దనుంజయ్ గురుస్వామి 18వ మహాపడిపూజను గురుస్వామి బర్ల అంజనేయులు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అరిగె సుదర్శన్, ఎంపిటిసి గండు వసంత బస్వయ్య యాదవ్, గురుస్వాములు రావన్‌కోల్ గోపగాని దేవేందర్ గురుస్వామి, చెరుకు బాలాజి గురుస్వామి, రామాంజనేయులు, తలారి మల్లేశ్, గౌటి గణేష్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థికి లాప్‌టాప్ అందజేత

శాలిగౌరారం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన బట్టు వంశీకృష్ణ హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాడు. ఇటీవల వంశీకృష్ణ తండ్రి సైదులు మృతిచెందడంతో స్పందించిన చాడ నర్సింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా బట్టు వంశీ కృష్ణకు చాడ హతీష్‌రెడ్డి రూ.60వేల విలువగల లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చాడ హతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం విద్యార్థికి లాప్‌టాప్‌ను అందజేసినట్లు తెలిపారు.



## ఆగ్రోస్ చైర్మన్ తిప్పను సన్మానించిన డాక్టర్ దూదిమెట్ల

మిర్యాలగూడరూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్ర ఆ గ్రోస్ చైర్మన్‌గా నియమితులై ఆదివారం పదవీబాధ్యతలు చేపట్టిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు పాల్గొన్నారు.

## అజరత్ సౌంటే పీర్ ధర్గాలో



## గందం ఊరేగింపు

భువనగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

స్థానిక హైదరాబాద్ చౌరస్తా సౌంటే పీర్ ధర్గాలో ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గందం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్గా ముత్తావలి ఇబ్రహీం బియాబాని మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా గందం నిర్వహించబడుతుందని, ధర్గాపై పూల చెద్దర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే సౌంటే పీర్ బాబా దయ భువనగిరి ప్రజలపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా బషీరుద్దీన్, షేక్ మీరాసాహెబ్, అయ్యుబ్, అమీన్, మేమన్, అమీద్, నజీర్, తాహెర్, వాహిద్, వాజిద్, సలావుద్దిన్, వక్ఫ్ ప్రొడక్షన్ జిల్లా అఫీషియల్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, సుజాయుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ముచ్చాల

భువనగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ముచ్చాల మనోజ్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డిలకు



# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 21వ మహా మండల పడిపూజాకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంకాలంస్వామివారిపుష్పాభిషే, పదునెట్టాంబడి, మహాపడిపూజ రాత్రికి పవళింపు సేవ మరియు హరిహరాసనం మండల పూజల ముగింపుతదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి, గాన కోకిల రమణ గురుస్వామి, ప్రధానార్చకులు కూరెళ్ళ వీరబ్రహ్మచారిల ఆధ్వర్యంలో నిర్వహించారు. నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిధిగా హాజరయి స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పూజా



కార్యక్రమాలలో మండలంలోని అయ్యప్ప మాలాధరులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని పదునెట్టాంబడిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలి

పెద్దవూర, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

బీసీ యువజన సంఘం పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శిగా నాయనవానికుంట గ్రామానికి చెందిన మేకల పవన్‌ముదిరాజ్‌ను నియమిస్తున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్షుడు మోర మదుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రజల సమస్కల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆదివారం మేకల పవన్‌ముదిరాజ్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ విద్యార్థి, యుజవనుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని, సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ



అధ్యక్షుడు జోగు రమేష్‌ముదిరాజ్, బీసీ యువజన సంఘం మండలాధ్యక్షుడు ఉడుత మహేష్‌యాదవ్, శివ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చింతపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలానికి చెందిన ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ పస్నూరి సతీష్ చందర్‌రావు మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా సీనియర్ జర్నలిస్ట్ సంఘ నాయకులు గొట్టెముక్కల వెంకటేశ్వర్లు (బాబు), పుప్పాల వెంకటేశ్వర్లు బాదాకరమని అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సతీష్ చందర్‌రావు 1986లో మండలకేంద్రంలోని చౌరస్తా సమీపంలో శాలివాహన జూనియర్ కళాశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దడంతోపాటు ఉపాధ్యాయ వృత్తి తో పాటు ఈనాడు జర్నలిస్ట్‌గా 25 సంవత్సరాలుగా పనిచేసి మండల ప్రజలకు ఆయన విశిష్ట సేవలు అందజే శారన్నారు. గత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీ వ్ర గాయాలపాలై కోమాలోకి వెళ్లారు. బ్రెయిన్‌సర్జరీ అయినప్పటికీ సికింద్రాబాద్‌లో రీహెబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. వారికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె కలిగి ఉన్నారు. నిరుపేద కుటుంబానికిచెందిన సతీష్ చందర్‌రావు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా జర్నలిస్ట్ సంఘాలు కూడా వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చింతపల్లి మండల జర్నలిస్ట్ నాయకులు, పీటం వెంకటేష్, వెంకటేశ్వర్లు, కొలుకులపల్లి కొండల్, కేశగోని పరమేష్, కేశగోని వెంకటేష్, రాధాకృష్ణ, ,అశోక్, ప్రవీణ్, జల్లా నర్సింహ, ప్రసాద్, మొగుతాల శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదానికి గురైన యువకుడిని పరామర్శించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకటరెడ్డి

చింతపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన కర్నాటి శ్రీకాంత్ హైద్రాబాద్‌లోని హస్తినాపురం నవీన మల్టీస్పెషాల్టీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కర్నాటి శ్రీకాంత్‌ను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాలవెంకటరెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం యువకునికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి యువకునికి తగిన



వైద్యం అందించాలని సూచించారు. వీరి వెంట మురళి, శ్రీను, కర్నాటి శంకర్, కర్నాటి శివ, కర్నాటి లక్ష్మయ్య తదితరులున్నారు.

# వైశాలి ఘటన సమాజాన్ని కలిచి వేసింది

చింతలపాలెం డిసెంబర్ 11 ప్రభాతవార్త

వైశాలి ఘటన సమాజాన్ని కలిచి వేసిందని భారత జాతీయ మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అనా న్నరు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైశాలి ఇంటిలోకి నవీన్‌రెడ్డి అనే వ్యక్తి కొంత మంది రౌడీలను తీసుకొని వైశాలిని బలవంతంగా ఎత్తుకెళ్లిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలన సృష్టిస్తున్న విషయం విదితమే. అంతేగాకుండా ఇంటిలో ఉన్న సామాన్లను ధ్వంసం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నవీన్‌రెడ్డిపై గతంలో వైశాలి, ఆమె కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిటిషన్ ఇచ్చినప్పటికీ పోలీస్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోకపోవడం వల్లనే వైశాలి ఇంటిపై దాడి జరిగిందనా న్నరు. వెంటనే ప్రభుత్వం, పోలీసులు స్పందించి నిందితులైన నవీన్ రెడ్డి, అతని వెంట ఉన్న రౌడీలపై కేసు నమోదు చేసి వారికి శిక్ష విధించాలన్నారు. పోలీసులు అశ్రద్ధ వలన వైశా లి కుటుంబానికితీవ్ర నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత కోసం జాగ్రత్తలు వహించాలనా న్నరు. వైశాలి కుటుంబానికి జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్య క్రమాక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ పాల్గొనా న్నరు.



## ఆలయాల పునరుద్ధరణకు భూమి పూజ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణంలోని ఐదు గ్రామ దేవతల ఆలయాలను పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భూమి పూజా కార్యక్రమాన్ని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య నిర్వహించి పునరుద్ధరణ కార్యక్రమాలను పారంభించారు. అభివృద్ధి కమిటి సభ్యులు గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని వారికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆలయాల పునరుద్ధరణ కమిటి సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎస్పీ విచారణ



నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని బాజకుంట గ్రామంలో దళిత వికలాంగునిపై అధికార పార్టీ నాయకుడైన సర్పంచ్ దాడికి పాల్పడిన అభియోగంపై నమోదైన కేసుకు సంబంధించి విచరణ జరిపి వివరాలను సేకరించారు నల్లగొండ డిఎస్పీ నరసింహ్మారెడ్డి. ఆదివారం గ్రామంలో పర్యటించి బాధితులను కలిసి వివరాలనుఅ డిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో ఎటువంటి అవాంఛనీయ సంగటనలకు పాల్పడినా ఊరుకోబోమని ఆయన అన్నారు. పోలీసులు అన్ని విషయాలను పరిశీలించి విచారణ జరిపి తగిన చర్యలు చేపడతారని ఎవరూ తొందరపడవద్దని ఆయన తెలిపారు. ఆయన వెంట సిఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి మంత్రి రాక

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి సోమవారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించడానికి రానున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



చింతపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పెంటమల్ల జంగయ్య రామేశ్వరి వివాహంమాల్ విటినగర్‌లోని జయ గార్డెన్‌లో జరిగిన వివాహ శుభకార్యానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాటకొండ ప్రసాద్, స్థానిక సర్పంచ్ రుద్రమదేవి, మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, నాదిరి శ్రీశైలం, టిఆర్ఎస్ జిల్లా నాయకులు అండేకార్ అశోక్, మాజీ సర్పంచ్ బజార్, కె.ఆనంద్, బి.నిరంజన్‌గౌడ్, వెంకటేష్, జంగయ్య, వార్డు సభ్యులు రాములు, జంగయ్య, జిట్ట జగదీష్, వనం యాదగిరి, కుకుడాల శ్రీను, యాదగిరాచారి, వై.నరేందర్‌గౌడ్, వీరితో పాటు కుర్మేడ్ గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రారంభమైన సిఐటియు మహాసభలు

చిట్యాల,11డిసెంబర్, ప్రభాతవార్త: దేశ భక్తి పేరుతో ఓట్లు గడించాలని ఉన్న పాలకులు ప్రభుత్వ ఆస్తులను గుండుగుత్తాగా అమ్ముతున్నారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్ ఆవేధన వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సిఐటియు 12వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాన్ని కారు చౌకగా అమ్మి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించే పాలకులకు కేంద్రంలోని మోడి ప్రభుత్వం బొందపెట్టాలని అన్నారు. 8సంవత్సరాల బిజెపి పాలనలో కార్మికులకు , రైతులకు వ్యతిరేక విధానాలను అవలంభించిన పాలకులకు ధీటుగా 2023 ఎప్రిల్‌లో చలో అసెంబ్లీకి పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు.మాజి ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చిట్యాలకు ,సిఐటియు పోరాటాలకు పుట్టినిల్లుగా పేరుందని, అసంఘటిత కార్మికులకు , హమాలీకార్మికులకు జరిగిన సమ్మె , ఆంధోళన పోరాటాలలకు ఘనమైన చరిత్ర ఉందని అన్నారు.మిర్యాలగూడ మాజి శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడి నాలుగు చట్టాలుగా కుదించారన్నారు.యజమానులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగాఈ చట్టాలు తయారు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు.మహాసభల జెండాను సంఘం రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు ఆవిష్కరించారు. అంతకుముందు చిట్యాల పట్టణ రహదారిగుండా కార్మికులు,కళాకారులు,సిఐటియు నాయకులు ఎఱ్ఱజెండాను చేతబూని భారీ



ప్రదర్శన చేపట్టారు. చిన్నపాక లక్ష్మినారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, నారబోయిన శ్రీనివాసులు, ఎండి సలీ,సైదులు, చింతపల్లి బయ్యన్న,వెంకటయ్య, ప్రమీల,వివిద ప్రజా సంఘాల నాయకులుఅవిశెట్టి శంకరయ్య, పామనగుండ్ల అచ్చాలు,జిట్టా సరోజ, మల్లం మహేష్; అరూరి శ్రీనివాసులు,రాజయ్య, రుద్రారపు సెద్దలు, చంద్రమౌళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుండా జలంధర్ రెడ్డి ఎన్నిక

## వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్,11డిసెంబర్,ప్రభాతవార్త: యూత్ కాంగ్రెస్ నికరేకల్ నియోజకవర్గ అధ్యక్షడిగా గుండా జలంధర్ ఎన్నికయ్యారు.ఆయన ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేస్తూ నికిరేకల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జలంధర్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగాచేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జలంధర్ పనితనం,అదేవిదంగా మునుగోడు ఉప ఎన్నిల్లో కాంగ్రెస్‌తరుపున సంస్థాన్ నారాయణపురం మండలానికి కోఆర్డినేటర్‌గా వ్యవహరించడం ఇవన్నీ గమనించిన అధిష్టానం గుండా జలంధర్‌రెడ్డికి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందన్నారు. కొంతమంది తమ స్వంత ప్రయోజనాలకోసం గుండా జలంధర్‌రెడ్డి ఎన్నిక చెల్లదంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, పార్టీ నిర్ణయానికి, జిల్లా అధ్యక్షుల నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడితే అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని, పార్టీనుండి బహిష్కరింస్తామని ఆయన హెచ్చరించారు. ఇంతకుముందు ఉన్న అధ్యక్షుడు పార్టీ కి రాజీనామా చేసిన తరువాత నకిరేకల్



నియోజకవర్గంలోఉన్న మండల కమిటీలన్ని రద్దుచేయబడ్డాయని,కొత్త కమిటీలను నూతన అధ్యక్షుడు జలంధర్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల సూచన మేరకు త్వరలో నియమించడంజరుగుతుందని రాజారమేష్ తెలిపారు.ఈ సమావేశంలో నకిరేకల్ మండల యూత్ కాంగ్రెస్‌నాయకులు బొంబాయి శ్రీను,ఆవుల వేణు, జిల్లాంపత్, వంటపాక ప్రసాద్,మోబిన్, రవి,సురేష్; మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి ఓడిన కాంట్రాక్టు కార్మికుడు భాదవేణి పర్శరాములుగౌడ్

### - టిఆర్ఎస్ బిఆర్ఎస్ అయ్యింది కానీ కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యూలర్ కాలేదు : తోట ధర్మేందర్

ముస్తాబాద్, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పోతుగల్ గ్రామానికి చెందిన బాదవేణి పర్శరాములుగౌడ్ కాంట్రాక్టు కార్మికుడిగా మోత్రాయిపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు గత ముప్పై సంవత్సరాలుగా సేవలందిస్తూ శనివారం రోజున మరణించడం బాధాకరమని తోటి కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**పోరాడి ఓడిన కార్మికుడు..**

ఈ సంఘటనపై బీఏంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తానని కేసీఆర్ హామీ ఇవ్వడంతో కార్మికులు ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణా వచ్చాక కూడా కాంట్రాక్ట కార్మికుల కుటుంబాలకు న్యాయం జరుగక పోవడం బాధాకరమని ఉదో ్యగాన్ని రెగ్యూలర్ చేసుకోవడానికి పర్శరాములు పోరాడి చివరికి ఓడిపోయాడని టిఆర్ఎస్ మాత్రం బీఆర్ఎస్ అయింది కానీ కాంట్రాక్టు కార్మికులు రెగ్యూలర్ కాలేదని అన్నారు.

**వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

– పెద్దిగారి శ్రీనివాస్

కాంట్రాక్ట్ కారి ్మకుడిగా సేవలందిస్తూ మృతిచెందిన పర్శరాములుగౌడ్



ఉద్యోగం రెగ్యూలర్ అయివుంటే తన కుటుంబానికి ఎలాంటి లాభం చేకూరేదో ఆవిధంగా అవే నిబంధనలు అమలు చేసి పర్శరాములు కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దిగారి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పలు వేదికలపై కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేస్తామని పదేపదే పలుమార్లు చెప్పారని టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచారని తెలంగాణ వచ్చి ఎనిమిదేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేయకపోవడం భాదాకరమని ఇలాంటి కార్మికులు ఎందరో పోరాడి ఓడిపోతున్నారని వెంటనే పర్శరాములుగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ పర్శరాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పెద్దిగారి శ్రీనివాస్ అన్నారు.

# మహాధర్నా విజయవంతం చేయాలి

చిట్యాల,11డిసెంబర్, ప్రభాత వార్త: ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్ పెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్‌చిట్యాల మండల అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బొలుగూరి నాగరాజు మాదిగ,ఉప్పాలపల్లి సైదులు మాదిగ,ఏర్పుల నరేష్‌మాదిగ,రుద్రవరంస్వామి మాదిగ, జిట ్ట రమేష్ మాదిగ,బాకి గణేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మల్లేపల్లి,11డిసెంబర్, ప్రభాతవార్త: ఇటీవల కురుస్తున్న వరా ్షలు కురుస్తున్నందున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖఎన్ఫోర్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ సూచించారు.ఆదివారం ఆయన మల్లేపల్లి పరిసర గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ వాతావారణ అనుకూలతను దృష్టిలో ఉంచుకుని ధాన్యం తేమ శాతం పెరగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిరీ ్ణత పరిణామంలో ఆయా మిల్లులకు ఖచ్చితమైన తేమశాతంతో ధాన్యం దిగుమతి అయ్యిందని హర్షం వ్యక్తంచేశారు.

# యోగా శిక్షణా తరగతులు

నల్లగొండటౌన్,11 డిసెంబర్, ప్రభాతవార్త: ఈ నెల 12నుండి 16వ తేదీవరకు 5రోజులపాటు ప్రభుత్వ , స్థానిక ఉన్నత,ఆదర్శ, కస్తూరిబా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు యోగా శిక్షణాతరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి ఒకప్రకటనలో తెలిపారు.సంబంది ఉపాధ్యాయులు ఉదయం 9గంటలకు ప్రభుత్వజూనియర్ కళాశాల నందు హాజరు కావాలని తెలిపారు.

# ధర్నాను విజయవంతం చేయాలి

నల్లగొండటౌన్,11 డిసెంబర్, ప్రభాతవార్త: సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన హమాలీ రేట్ల జివో వెంటనే విడుదలచేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు హమాలి కార్మికులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి , సివిల్ సప్లై అధికారులకు సమ్మె నోటీసులు అందించినప్పటికీ స్పందన లేదని అన్నారు. సోమవారం జరుగబోయే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు

# మాజీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం

రాయికల్, ప్రభాతవార్త మండలంలోని కొత్తపేట్ గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర నాగాలయం వదద



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మాజీ ప్రజాప్రతినిదుల ఆతీ ్మయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ముందుకొచ్చిన తాము ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సేవ కోసం పనిచేస్తామని, ఐకమత్యంతో ముందుకెళ్తామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం జీవితాలను త్యాగం చేసిన మాజీ ప్రజాప్రతినిధులకు రూ. 5వేలు పెన్షన్ అందించాలని, ఇండ్లు లేని వారికి ఇండు మంజూరీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షుడు మచ్చ నారాయణ, మండల నాయకులు పడాల తిరుపతి, రెబ్బాస్ మల్లయ్య, బాలె చంద్రశేఖర్, అంజయ్య, రామస్వామి, బీరమల్లయ్య, గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, వాసరి రవి, సక్రునాయక్, రాజేశంగౌడ్, కృష్ణమూర్తి, గంగాధర్, రాజేందర్, రవీందర్, మురళి,

# విద్యుత్ ప్రమాదాల నివారణకు గ్రామాల వారీగా సిబ్బందికి దత్తత

**- విద్యుత్ ఆదా, భద్రతపై ప్రత్యేక దృష్టి**
**- విద్యుత్ వినియోగంపై రైతులకు, ప్రజలకు అవగాహన**
**- జగిత్యాల విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ**

మల్యాల, ప్రభాత వార్త:

వినియోగదారులకు పూర్తిస్థాయిలో మెరుగైన విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ సమస్యలను అధిగమించి ఆదా చేయడం, భద్రత లక్ష్యంగా సేవలందించేందుకు గాను సిబ్బందికి గ్రామాలను దత్తత బాధ్యత అప్పగిస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన పలు విద్యుత్ ఉప కేంద్రాలను పరిశీలించిన అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల విద్యుత్ వినియోగదారులకు పూర్తి భద్రతతో కలిగిన నాణ్యత గల విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ ఆదాపై అవగాహన కల్పిం చేందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ జి. రవి సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పంపుసెట్లుకు ఆటో స్టాటర్లను అమర్చ వద్దని, ప్రమాదాల నివారణకు కాలి పోకుండా ఎర్తింగ్ ఏర్పాటు చేయాలని, కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల ఓల్టేజ్ సామర్థ్యం పెరిగి పంపుసెట్లు నీటి ఉధృతి పెరుగుతుందని, తద్వారా సంబంధిత ట్రాన్స్ ఫార్మర్ పనితీరు మెరుగు పడుతుందన్నారు.



అంతేకాకుండా పంట పొలాలలో ప్రమాదకర వైర్లు, స్తంభాలను వెంటనే గుర్తించి సత్వర చర్యలు తీసుకొనుటకు విద్యుత్ ఏఈ ఆధ్వర్యంలో ఇబ్బందికి గ్రామాల వారిగా దత్తత బాధ్యత అప్పగిస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ ప్రమాదాల బారి పడకుండా భద్రత సూచనలు పాటించి, విద్యుత్‌ను పొదుపుగా వాడి ఆదా చేయాలని ప్రచార కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అధికారులకు, సిబ్బందికి దత్తత గ్రామాలను కేటాయించామని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల 15 తేదిల్లో గానే విద్యుత్ బిల్లు వినియోగదారుల చేతిలో ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీని ద్వారా బిల్లుల వసూలుతో పాటు బిల్లు వ్యత్యాసాలపై సమస్యలు తొలగి పోతాయన్నారు. బిల్లులను ఆన్‌లైన్, పేటిఎం ద్వారా కూడా స్వీకరిస్తున్నట్లు అదే విధంగా బకాయిల లక్ష్యం సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ మేరకు వినియోగదారులతో తమ సిబ్బంది అవగాహన కార్యక్ర మాలు సమస్యల పరి ష్కారం కై రైతులతో కలిసి సమీ క్షించేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 116 విద్యుత్ ఉప కేంద్రాలలో మెరుగైన సరఫరాకై కెపాసిట్ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రంలో విద్యుత్ సంబంధించిన పనులు, సమస్యలను దరిదాపు పూర్తిచేశామని, ఎక్కడ విద్యుత్ ప్రమాదం జరగకుండా విద్యుత్ఆదా చేసేందుకు సబ్ స్టేషన్‌లో బ్రేక్ డౌన్స్ కలగకుండా స్వయంగా పర్యవేక్షించి నిర్వహణపై సిబ్బందికి తగు సూచనలను అందజేస్తున్నామని కూడా ఆయన వెల్లడించారు.

## అక్రమంగా తరలిస్తున్న మానేరు ఇసుక..!

**- పట్టించుకోని అధికారులు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గోపాల్‌పూర్ మానేరు నదినుండి అక్రమంగా ఇసుకలను తరలిస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదు. ఆదివారం వచ్చిందంటే చాలు ట్రాక్టర్ యజమానులు యదేచ్ఛగా మానేరును ఇసుకను తరలిసు_న్నారు. ఇసుక తరలింపు విషయం తెలిసినను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అక్రమార్కులు ఇసుకలను అడ్డగోలుగా రవాణా చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఆదివారం పగలు రాత్రి తేడా లేకుండా ఇసుకను తరలించగా మిగితా రోజుల్లో రాత్రి సమయంలో యధేచ్ఛగా రవాణా చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కులపైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా

**-ఏడుగురికి గాయాలు**

**-ఒకరికి తీవ్రగాయలు**

కోనరావు పేట,ప్రభాతవార్త



అడ్డువచ్చిన కుక్కను తప్పించబోయిన ఆటో ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఏడుగురికి గాయాలు కాగా,ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఆదివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో ఆటో బోల్తా కొట్టడంతో ఏడుగురికి గాయాలయ్యాయి. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన ప్రయాణికులు స్థానిక ఆటోలో సిరిసిల్ల నుంచి కోనరావుపేటకు వెళ్లుతుండగా, ధర్మారం గ్రామశివారులోని రాంనగర్‌కు ఆటో రాగానే ఆకస్మాతుగా అడ్డువచ్చిన కుక్కను తప్పించబోయిన ఆటో బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో అందులో ఉన్న ప్రయాణికులకు ఏడుగురికి గాయాలు కాగా, అందులో నవీన్ అనే వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో సిరిసిల్లకు తరించి, వైద్య సేవలందిస్తున్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

చొప్పదండి ప్రభాతవార్త:



నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి భారత రాజ్యంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని అఖిల భారత ఎస్.సి.,ఎస్.టి. సంఘాల సమాఖ్య రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోల శ్రీనివాస్ రావు అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని అయన మన దేశానికి అందించిన సేవలను గుర్తించి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ భవనంగా పేరు పెట్టాలని అన్నారు. ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ తదితరులను సంఘం ఆద్వర్యంలో కలిసామని అంబేద్కర్ పేరు పెట్టాలని వారు కోరినట్లు తెలిపారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనేలక్ష్యంతో సంఘాల ఆద్వర్యంలో అక్టోబర్ మాసంలో చలో డిల్లీ పాదయాత్ర చేపడుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ పేరు పెట్టాలని అన్నారు. లేకుంటే అందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జవ్వాజి సురేష్, బత్తుల భూమయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు 'ఆది'కి ఘన సన్మానం

కోనరావు పేట,ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనా ఆది శ్రీనివాస్‌ను కోనరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆది శ్రీనివాస్ నివాసంకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతో పాటు శ్రేణులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీని మరింతా బలోపేతం చేయడానికి పాటుపడతమన్నారు. నూతన నాయకత్వ ఉత్సహంతో నాయకులు, కార్యకర్తలు పని చేస్తారని ఆయన అన్నారు. ఆయన వెంట నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, గోపాల్,తాళ్లపల్లి ప్రభాకర్,ఎల్లయ్య,సదానందం, బండసత్తయ్యలు ఉన్నారు.

## మంథనిలో ఘనంగా రామదాసు కీర్తనల ఆలాపనలు

మంథని - ప్రభాతవార్త

శ్రీభద్రాచల రామచంద్రస్వామి ధర్మప్రచారం నిమిత్తం మంథని పట్టణంలోని మహాగణపతి ఆలయంలో ఆదివారం సాయంత్రం శ్రీరామ పునర్వాసు రాగ నీరాజనం కార్యకమాన్ని ఘనంగా నిర్వహించారు. గట్టు మాధవితో పాటు ఆమె శిష్యబృందం సంగీత విభావరి నిర్వహించి శ్రీరామదాసు కీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా భద్రాచల రామదాసు



విరచిత నవరత్న కీర్తనల గోష్టి గానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతినెల శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్ష త్రం రోజున పట్టణంలోని ఏదైన ఒక దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకురాలు గట్టు మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత విద్యార్థులు పెండ్యాల శ్రీనిధి, అవధానుల విజ్ఞత, యజ్ఞంభట్ల శ్రీముఖి, పాపిట్ల వర్షిణి, చిలప్పగారి అధితి, జివిఎన్ రావు, తబలిస్టు దామరంపల్లి సంతోష్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామడుగు ప్రభాతవార్త:

25 ఏళ్ల తర్వాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకోవడం చప్పుకోలేని మదురానుభవం, ఇందుకు వెదికైంది. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 1996-97 ఏడవ తరగతి చదివిన విద్యార్థులు సిల్వర్ జూబ్లి పేరిట ఆదివారం ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఉప్పులశ్రీనివాస్ కో కరస్పాండెంట్



ఉప్పుల సత్యం, నాటి టీచర్స్ దొంత మోహన్, వీర్ల రామచందర్‌రావు, చాట్ల ఆనందం, చామనపల్లి రమేష్, అల్లునూరి సోమయ్య, తోట రవికి పూర్వ విద్యార్థులు సన్మానం చేశారు. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతి హైస్కూల్ క్రమ శిక్షణకు మారుపేరని, కనుకనే పూర్వ విద్యార్థులందరూ ఉన్నత పదవుల్లో ఉన్నారని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తిగుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ స్కూల్ గురించి ఎంతో గొప్పగా వారి పూర్వ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న పెద్దపల్లి బిజెపి నాయకులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం మేడిపల్లి నుంచి జగిత్యాల వరకు చేపట్టిన ఈ యాత్రలో పెద్దపల్లి నియోజక వర్గ బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో కట్కూరి సత్యనారాయణ రెడ్డి, వునుకొండ శ్రీధర్, మొలుగూరి రాజవీరు, వునుకొండ భూమయ్య, మోరే మనోహర్, ఐద తిరుపతి, కాల్వల శ్రీనివాస్, పడాల శ్రీధర్ గౌడ్, పల్లె తిరుపతి, ఆకుల లక్ష్మణ్, అప్పని సురేష్ తదితరులున్నారు.

# తెలంగాణ పాలన దేశానికే దిక్సూచి

**- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

:తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా మారిందని ఆస్ఫూర్తితోనే నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో సైమెడ్ ల్యాబ్ యాజమాన్యం రూ. 10లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే హిండీస్ ల్యాబ్ యాజమాన్యం సుమారు రూ. 5లక్షలతో ఏర్పాటు చేసిన 30 నిఘా కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో వడ్డెర కులస్థుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈదమ్మ గుడికి భూమిపూజ చేసి గుడి నిర్మాణానికి రూ.ఒక లక్షను విరాళంగా అందజేసి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈప్రాంతం అభివృద్ధి కుంటుపడిందని, టీఆర్ఎస్ పాలనలో అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగడంతోనే మహర్దశ వచ్చిందన్నారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి



చేస్తోందని తెలిపారు. ఎనిమిదేళ్లలో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు వంటి పథకాలతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠ దామాలు, రైతు వేదికలు, ప్రకృతి వనాలు, 24 గంటల కరెంట్, పంటలకు మద్దతు ధర అందిస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని వివరించారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఏర్పాటు చేసింది తెరాస అయితే... నేడు దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశ సంపదను కొల్లగొడుతున్న బీజేపీని ఎదుర్కొనేందుకు భారాసను స్థాపించారని స్పష్టం చేశారు. భారాస ఎదుగుదలను చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడి, సిబిఐలతో టీఆర్ఎస్ నాయకులు, మంత్రుల ఇళ్లపై దాడులు చేయిస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తూ, రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేశం గౌడ్, జడ్పీటీసీ సబ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, సింగిల్విండో చైర్మన్ రుద్రారపు భిక్షం, మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్, భారాస అధ్యక్షుడు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, వెలిమినేడు2 ఎంపీటీసీ సబ్యులు దేవరపల్లి సత్తిరెడ్డి, పేరేపల్లి, గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అంతటి శివకుమార్, మారగోని శివశంకర్ గౌడ్, ప్రధానకార్యదర్శి వెంకటాచారి, మండల సోషల్ మీడియా కార్యదర్శి తుమ్మల నాగరాజు రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ కందుల కిరణ్ కుమార్, అంతటి అశోక్, శేఖర్ మంజుల, మహంకాళి మచ్చేందర్, బాతరాజు రవీందర్, రత్నం నర్సింహా, అంతటి రవీందర్, గంగాపురం పాండు, బూరుగు మల్లేష్, బూర్గు పద్మరాములు, కొలను శ్రీను, రూపని యాదమ్మఇద్దయ్య, రూపని లింగస్వామి, కత్తుల రేణుక వెంకటేష్, పద్మ, ఐతరాజు శంకరమ్మలింగయ్య, పున్న మురళి, గండికోట నర్సింహా, వరికుప్పల భిక్షం, గుర్రం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :*

సహజంగానే విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కథా రచన కార్యశాలలు ఎంతగానో ఉపకరిస్తాయని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ అన్నారు. నల్లగొండ కథా పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖిబాలల కథల బడిఖి కథా రచన కార్యశాల పేరిట శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈకార్యశాల ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎందరికో స్ఫూర్తినిస్తుందన్నారు. కథలు సమాజంలో చైతన్యాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. పెద్దలకంటే బాలలు కథలు రాయడం సులభతరమని వివరించారు.



కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ యోగా గురువు మాదగాని శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరన్నారు. ఈ కార్యశాలలో కథలు ఎలా రాయాలి అనే అంశం, కథ నిర్వహణ తీరుతెన్నులపై ప్రముఖ కథా రచయిత్రి ఉప్పల పద్మ, కథలో ఏయే అంశాలు ఉండాలి అనే అంశంపై ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, కొన్ని నమూనా కథలు చెప్పడం ద్వారా కథా రచన పై డాక్టర్ మండల స్వామి, కథలో భాష ఎలా ఉండాలి అనే అంశంపై సాగర్ల సత్తయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ కార్యశాలలో విద్యార్థులు 60 కథలు రాశారు. కథ నిర్వహణ తీరుతెన్నులపై కార్యక్రమ సమన్వయకర్తగా వట్టిమర్తి పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పొట్టబత్తుల రామకృష్ణ, కథా రచనకు పర్యవేక్షకులుగా దాసరి శ్రీరాములు వ్యవహరించారు. నల్లగొండ కథా పాఠశాల కన్వీనర్ పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోకూరు శ్రీనివాస్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వెంకులు ఏపూరు తెలుగు ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పగిడిపాటి నరసింహ, బండారు శంకర్, జయశ్రీ, హంస, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా ఉత్తమ్ పద్మావతి ఎన్నిక పట్ల హర్షం

*మోతె, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం తన నివాసంలో కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారుఐఎన్ టియుసి కార్మికులకు అండగా నిలుస్తుంది - మాజి మంత్రి, టిపిసిసి రాజకీయ వ్యవహారాల, కార్యవర్గ కమిటీ సభ్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డిఐఎన్ టియుసి ఎల్లవేళలా కార్మికులకు అండగా నిలుస్తుందని, కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని మాజి మంత్రి, టిపిసిసి రాజకీయ వ్యవహారాల, కార్యవర్గ సభ్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్ టియుసి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1985 లో తాను కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐఎన్ టియుసి బలోపేతానికి క్రషి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట జిల్లాలో కార్మికులందరికి భీమా సౌకర్యం కల్పిస్తానని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో హమాలిలు, ఉపాధి హామీ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్ లు, ఎలక్ట్రిషన్ లను ఐఎన్ టియుసి లో చేర్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు యరగాని నాగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రెబల్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ బైరు శైలేందర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాజిపేటలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట మండలం రామాజిపేట గ్రామానికి చెందిన మొగిలిపాక మౌనిక, ఆరే సింధు భార్గవి, దేవునూరి అర్చన , దొంకెన శిరీష మరియు తునికి భవాని లకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను ఆదివారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద లబ్ధిదారుల తల్లులకు సర్పంచ్ మొగిలిపాక తిరుమలరమేష్ అందజేశారుఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డికి సర్పంచ్ , లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్, కో ఆప్షన్ సభ్యులు కొక్కొండ యాదగిరి, అశోక్ రెడ్డి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగిలిపాక రామచందర్, టీఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ ఆరే స్వామి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మొగిలి పాక రమేష్, గడ్డం దేవేందర్, విబికే అనురాధ, పాల సంఘం అధ్యక్షులు కోల మల్లేష్, సంఘబంధం అధ్యక్షురాలు వాణి, మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక మహేందర్, నాయకులు నర్సింహులు, రఘుపతి రెడ్డి, మురళి, కొమురయ్య, ఆంజనేయులు, ఆనందం, చంద్రమౌళి, రాములు, కిష్టయ్య, మల్లయ్య, ఆరే నర్సింహులు, అంజయ్య, బిక్షపతి, బండ యాదగిరి, మొగిలిపాక నర్సింహులు, తునికి ఆంజనేయులు, మొగిలిపాక బిక్షపతి, తునికి శంకరయ్య, తునికి గణేష్ ఆశా వర్కర్ రాజమణి, విఆర్ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

*దేవరకొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, ఆదివారం పట్టణంలోని 8, 20 వార్డులలో రూ. 90 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు, 7వ వార్డులో రూ. 3 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకు స్థాపన చేసి మాట్లాడారు, దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పట్టణాలకు మహర్దశ వచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, స్థానిక కౌన్సిలర్లు నేతాల భాగ్యలక్ష్మి శ్రీను, కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్, ఏఈ రాజు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

*కేతేపల్లి,11డిసెంబర్,ప్రభాతవార్త:*

మండలంలోని కొర్లపహాడ్ గ్రామానికి చెందిన వివిద పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు 100మంది నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో టిఆర్ఎస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధ చెందాలంటే టిఆర్ఎస్‌తోనే సాధ్యమనిఅందరూ టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరినవారిలో గుడిపెల్లి నరేందర్‌రెడ్డి,వార్డు మె ంబర్ వంటెపాక కళ్యాణ్; గుత్త దామోదర్‌రెడ్డి,వంటేపాక రాజు, సురారపు లింగరాజు, బొజ్జ సందీప్,ఎడ్ల నవీన్, రావుల సైదులు, అనుముల శివ శంకర్, మాచర్ల నరేందర్, మాదాసు జానయ్య, తదితరులు ఉన్నారు

